# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక


TELUGU DAILY

కామారెడ్డి | బుధవారం, | పేజీలు: 8
సంపుటి: 2 సంచిక: 234 | జూన్ 26, 2024 | వెల: రూ.3/-

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISHAKHAPATNAM, TIRUPATI


## సేమ్... సీన్...

### పార్టీలు మార్పు అంతే



- పార్టీ స్థిరంగా ఉండేందుకు చేరికలను ప్రోత్సహిస్తోన్న కాంగ్రెస్
- తాము బలపడతామని, ప్రతిపక్ష బీఆర్‌ఎస్‌ను బలహీనపరుస్తున్నామని హస్తం నేతలు భావన
- ఈ విషయంలో గతంలో కేసీఆర్ చేసిన తప్పే ఇప్పుడు సీంఎ రేవంత్‌రెడ్డి చేస్తున్నారన్న విశ్లేషకుల అభిప్రాయం
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను చేర్చుకోవడం ద్వారా వారిపై ఎన్నికల్లో పోటీచేసి ఓడి పోయినవారిపై ప్రభావం

హైదరాబాద్

తెలంగాణలో బొటాబోటీ మెజారిటీతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ స్థిరంగా ఉండేందుకు చేరికలను ప్రోత్సహిస్తోంది. ఆపరేషన్ ఆకర్ష్ పేరుతో విపక్ష బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను చేర్చుకుంటోంది. దీంతో తాము బలపడతామని, ప్రతిపక్ష బీఆర్ఎస్‌ను బలహీనపరుస్తున్నామని హస్తం నేతలు భావిస్తున్నారు. కానీ, ఈ విషయంలో గతంలో కేసీఆర్ చేసిన తప్పే ఇప్పుడు సీంఎ రేవంత్‌రెడ్డి చేస్తున్నారన్న



## జూలైలో రష్యాలో పర్యటించనున్న మోదీ

- క్రెమ్లిన్‌కు చెందిన అధికారి ఒకరు ఈ విషయాన్ని ధ్రువీకరించినట్లు తెలిపిన రష్యాకు చెందిన ఆర్ఐఏ న్యూస్ ఏజెన్సీ
- జూలైలో మోదీ రష్యాలో పర్యటించనున్నట్లు దౌత్యవర్గాల ద్వారా వెల్లడి
- రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను మోదీ కలుసుకునే అవకాశాలు
- ఈ ఏడాది బ్రిక్స్ నేతల సమావేశాల్లోనూ ఇద్దరూ కలుసుకోనున్నట్లు భావన

## ముందుకు సాగని మహాలక్ష్మి?

- ప్రభుత్వ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో 'మహాలక్ష్మి' పథకం ఒకటి.
- ప్రతీ మహిళకు రూ.2,500 ఆర్థిక సాయం చేయడం
- కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో నిరుద్యోగ మహిళలకు రూ.2,500 సాయం చేస్తామని హామీ
- మొదట మహాలక్ష్మీ ప్రారంభించాలని అనుకున్నటప్పటికీ రుణమాపీ మొగ్గుచూపించిన ప్రభుత్వం
- రైతులకు రూ.2 లక్షల వకు రుణమాఫీ చేసిన తరువాత కాంగ్రెస్ ప్రకటించిన మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు రూ.2,500 సాయం చేసే యోచనలో సర్కార్




హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో 'మహాలక్ష్మి' పథకం ఒకటి. ఈ పథకంలో భాగంగా తెలంగాణలోని ప్రతీ మహిళకు రూ.2,500 ఆర్థిక సాయం చేయడం. గత ప్రభుత్వం వృద్ధులకు ఆసరా పింఛన్లు, బీడీ కార్మికులకు సాయం చేసింది. అలాగే చదువు కొని ఉద్యోగాలు చేయని వారికి నిరుద్యోగ భృతి అందిస్తామని పేర్కొంది. అయితే ఈ పథకం ప్రారంభం కాకపోవడంతో దీని స్థానంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో నిరుద్యోగ మహిళలకు రూ.2,500 సాయం చేస్తానని తెలిపింది. దీంతో చాలా మంది మహిళలు ఇది అందరికీ వర్తిస్తుందని అనుకున్నారు.



## కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టులో ఎదురుదెబ్బ

- స్టే ఎత్తివేతకు నిరాకరించిన ధర్మాసనం
- ట్రయల్ కోర్టు ఉత్తర్వు లోపభూయిష్టంగా ఉంది
- కేజ్రీవాల్‌కు బెయిల్ ఇవ్వొద్దంటూ కోర్టును కోరిన ఈడీ
- ఈ నెల 20న రౌస్ అవెన్యూ కోర్టు సీఎం కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే.

## రైతు భరోసాపై ప్రజాభిప్రాయ సేకరణ చేద్దాం



- వార్షిక బడ్జెట్ ప్రతిపాదనలపై సమీక్ష సమావేశం
- గత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నిలిపివేసిన వ్యవసాయ పథకాలపై ఆరా
- రాబోయే సీజన్‌కు పంటల భీమాకు సంబంధించి పిలవాల్సిన టెండర్లపై చర్చ
- రైతు సంక్షేమం కోసం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తున్నాం
- అయితే వ్యవసాయం అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యల పైన దృష్టి సారించాల్సిన అవసరం ఉంది

హైదరాబాద్

రైతు భరోసాపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత, జౌళి శాఖల అధికారులతో ఈరోజు(మంగళవారం) డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వ్యవసాయ మార్కెటింగ్ చేనేత జౌళి శాఖల అధికారులతో వార్షిక బడ్జెట్ ప్రతిపాదనలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశానికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రఘునందన్ రావు మరియు తదితరులు హాజరయ్యారు. వార్షిక బడ్జెట్ ప్రతిపాదనలపై మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు చర్చించారు.



## ఎవరూ తొందరపడొద్దు

- బీఆర్ఎస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలపై చర్చ
- ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రేవంత్ రెడ్డి విఫలమయ్యారు
- రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా దెబ్బతిన్నది
- వైఎస్ హయాంలో ఇలాంటివి ఎన్ని జరిగినా భయపడలేదు
- చ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలమైందని విమర్శ
- పోచారం లాంటి వారు పార్టీ మారితే వచ్చే నష్టమేమీ లేదు... వాటిని పట్టించుకోవద్దు: కేసీఆర్
- నేటి నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో వరుస భేటీలు : కేసీఆర్

హైదరాబాద్

మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి పార్టీ మారడాన్ని పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలిపారు. సిద్దిపేట జిల్లా ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో

## జూలైలో కేబినేట్ విస్తరణ




- ఆ దిశగా కసరత్తు పూర్తి చేసిన రేవంత్ సర్కార్
- జూలై మొదటి వారంలోనే విస్తరణకు ముహుర్తం ఖరారైనట్లు సమాచారం
- కేబినెట్ విస్తరణతో పాటు నామినేటెడ్ పోస్టుల అంశంపై ఢిల్లీ పెద్దలతో చర్చించే అవకాశం ఉంది
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిపి ఈ సంఖ్య 12గా ఉంది
- మరో ఆరు ఖాళీలను భర్తీ చేయాల్సి ఉంది
- వీటి కోసం పలువురు నేతలు చాలా రోజులుగా ప్రయత్నాలు
- తెలంగాణ కేబినెట్ విస్తరణకు రంగం

హైదరాబాద్

తెలంగాణ కేబినెట్ విస్తరణకు రంగం సిద్ధమవుతోంది. ఆ దిశగా సీఎం రేవంత్ రెడ్డి కసరత్తు పూర్తి చేసినట్లు తెలుస్తోంది. జూలై మొదటి వారంలోనే విస్తరణకు ముహూర్తం ఖరారైనట్లు సమాచారం. హైకమాండ్ నుంచి గ్రీన్ సిగ్నల్ రాగానే అడుగు ముందుపడనుంది. మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి సోమవారం ఢిల్లీకి వెళ్లనున్నారు. కేబినెట్ విస్తరణతో పాటు నామినేటెడ్ పోస్టుల అంశంపై ఢిల్లీ పెద్దలతో చర్చించే అవకాశం ఉందని తెలుస్తోంది. గతేడాది డిసెంబరు 9వ తేదీన కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారం చేపట్టింది. ఇదే రోజు హైదరాబాద్ ఎల్బీ స్టేడియం వేదికగా సీఎం రేవంత్ రెడ్డితోపాటు పలువురు ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రస్తుత కేబినెట్ లో 11 మంది మంత్రులు ఉన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిపి ఈ సంఖ్య 12గా ఉంది. మరో ఆరు ఖాళీలను భర్తీ చేయాల్సి ఉంది. వీటి కోసం పలువురు నేతలు చాలా రోజులుగా

# నేరేడు పండ్ల రసహ్యం తెలిస్తే అస్సలు వదిలిపెట్టరు.

**– పురుషులు నేరేడు పళ్లని తప్పకుండా తినాలి. ఎందుకంటే..?**

**– ఈ సీజన్‌లో మార్కెట్లో నేరేడు పళ్లు ఎక్కువగా కనిపిస్తాయి. వీటిలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి.**



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 25: ఈ సీజన్‌లో మార్కెట్లో నేరేడు పళ్లు ఎక్కువగా కనిపిస్తాయి. వీటిలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి రుచిగా ఉండటమే కాకుండా ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. ముఖ్యంగా మగవారు తప్పకుండా తినాలి. ఇది స్పెర్మ్ కౌంట్‌ని పెంచుతుంది. మీ వైవాహిక జీవితాన్ని మెరుగుపరుస్తుంది. నేరేడు పళ్ల ఇతర ప్రయోజనాల గురించి తెలుసుకుందాం. ఉదర సమస్యకు మేలు నేరేడు పళ్లలో విటమిన్ బి, ఐరన్ ఎక్కువగా ఉంటాయి. ఇవి శరీరానికి సంబంధించిన అనేక సమస్యలను అధిగమించడానికి సహాయపడుతుంది. పొట్టకు సంబంధించిన ఎలాంటి సమస్యనైనా దూరం చేసుకోవచ్చు. ఈ సీజన్‌లో వీలైనంత ఎక్కువగా తింటే మంచిది.గుండె కోసం నేరేడు పళ్లు గుండెకు చాలా మంచివి. వీటని తినడం వల్ల చాలా ప్రయోజనాలు ఉంటాయి. ఇవి శరీరంలోని కొలెస్ట్రాల్ స్థాయిని నియంత్రణలో ఉంచుతాయి. ఇది గుండెపోటు అవకాశాలను తగ్గిస్తుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులు డయాబెటిక్ పేషెంట్లు వీటిని తప్పకుండా తినాలి.ఇవి రక్తంలో చక్కెరను స్థాయిని పెంచదు.ఇవి మీ ఆరోగ్యాన్ని కాపాడుతాయి. మధుమేహ తీవ్రత ఎక్కువగా ఉన్న రోగులు వైద్యుడిని సంప్రదించిన తర్వాత తీసుకుంటే మంచిది. రోగనిరోధక శక్తి పెంచుతుంది. కరోనా కాలంలో రోగనిరోధక శక్తిని పెంచుకోవడం చాలా ముఖ్యం.

నేరేడు పళ్లు తింటే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అందుకే కచ్చితంగా వీటిని తినాలి.

# జూన్ 26 పాఠశాలల బందును విజయవంతం చేయాలి.

**– ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ శశికాంత్.**

**– ప్రైవేట్ విద్యా సంస్థల దోపిడిని కట్టడి చేయడంలో ప్రభుత్వం, అధికారులు విఫలం.**




తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 25: ఏబీవీపీతెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మారింది గాని పరిపాలన విధానం మారలేదు అలాగే అధికారం మారింది గానీ అధికారుల తీరు మారలేదు ఎందుకంటే రాష్ట్ర భవిష్యత్తు కావచ్చు దేశ భవిష్యత్తు గాని నిర్మాణం చేసేటటువంటి విద్యారంగం మీద ఈ యొక్క రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి పట్టింపు లేకుండా పోయింది విద్యాసంస్థలు మొదలై సుమారుగా 15 రోజులు కావస్తున్న ప్రైవేట్ పాఠశాలలు కళాశాలలు అత్యధిక ఫీజులు వసూలు చేస్తూ అనుమతులు లేకున్నా విద్యాసంస్థలను చలామణి చేస్తున్నారు అలాగే ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా విచ్చలవిడిగా పుస్తకాలు అమ్ముతున్నప్పటికీ ఈ యొక్క అధికారులు మొద్దు నిద్ర విడాడం లేదు ఈరోజు బ్రాండ్ల పేరుతోటి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అమ్ముతూ ఆ సిలబస్ కాకుండా వేరే పుస్తకాలను కొంటె మీకు విద్యను ఎవరు చెప్తారు అవి మా పాఠశాలలో చెల్లవు అంటూ బెదిరిస్తున్నారు యాజమాన్యాలు అలాగే ఈరోజు విద్యాసంస్థలన్ని విద్యా కేంద్రాలుగా ఉండాల్సిన విషయం మరిచి వ్యాపార కేంద్రంగా మారిపోయాయి అలాగే నూతనంగా ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలకు పైగా కావస్తున్న ఈ యొక్క రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యారంగం గురించి మాట్లాడిన పాపాన పోలేదు అలాగే ఈ యొక్క రాష్ట్రంలో మద్యానికి మంత్రి ఉన్నాడు కానీ విద్యకు మంత్రి కరువైపోయారు కాబట్టి ఈ యొక్క రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని అభివృద్ధి చేసే విధంగా సరైన పద్ధతిలో నడిపే విధంగా స్పెషల్ కమిటీని వేసి విద్యారంగ పరిస్థితులను చక్కదిద్దాలని అలాగే ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీలని అరికట్టాలని డిమాండ్ చేస్తుంది ప్రభుత్వం విద్యారంగం మీద చూపిస్తున్న నిర్లక్ష్యతను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఏబీవీపీ బంద్ పిలుపునివ్వడం జరిగింది ప్రతి ఒక్క విద్యా సంస్థ ఈ యొక్క బందులో పాల్గొని విద్యారంగ శ్రేయస్సు కొరకు విద్యార్థులు అభివృద్ధి కొరకు కృషి చేయాలని కోరుతున్నాం

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రశాంత్ నగర కార్యదర్శి శివ ఏబీవీపీ నాయకులు సంపత్ సాయి తదితరులు పాల్గొన్నారు

# లంచగాండుల్ని వణికించేలా 'భారతీయుడు 2' ట్రైలర్.. కమల్ వేట మామూలుగా లేదు

లోక నాయకుడు కమల్ హాసన్ నట విశ్వరూపాన్ని కళ్లకి కడుతూ.. 'భారతీయుడు 2' ట్రైలర్ వచ్చేసింది. శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిన యూనివర్సల్ ప్రాజెక్ట్ మూవీ 'ఇండియన్ 2'ని తెలుగులో.. భారతీయుడు 2గా జూలై 12న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయబోతున్నారు. రెండున్నర నిమిషాల నిడివితో రిలీజ్ అయిన 'భారతీయుడు 2' ట్రైలర్‌లో 28 ఏళ్ల నాటి భారతీయుడ్ని గుర్తు చేశాడు కమల్ హాసన్. ఇది రెండో స్వాతంత్ర్య పోరాటం అంటూ సేనాపతిగా విశ్వరూపం చూపించారు కమల్. అవినీతిని అంతం చేయడానికి 'సేనాపతి' చేస్తున్న యుద్ధం ఎలా ఉందో.. ఈ ట్రైలర్‌లో చూసేయండి.వామ్మో.. లంచం తీసుకుంటే ఆ ముసలోడు వచ్చే చంపేస్తాడేమో అని లంచం పేరు చెప్తేనే భయపడేట్టు చేశాడు భారతీయుడు. ఇది సినిమానే కావచ్చు కానీ.. భారతీయుడు సినిమా ద్వారా లంచగొండుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించాడు కమల్ హాసన్. దాదాపు 28 ఏళ్ల క్రితం వచ్చిన ఈ సినిమాకి సీక్వెల్ రాబోతుంది. అదే 'భారతీయుడు 2'. శంకర్ దర్శకత్వంలో చాలా ఏళ్ల క్రితం మొదలైన ఈ సినిమా.. ఎట్టకేలకు విడుదలకు రెడీ అయ్యింది. జూలై 12న 'భారతీయుడు 2' ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుండగా.. రిలీజ్ ట్రైలర్‌ను మంగళవారం నాడు విడుదల చేశారు. రెండున్నర నిమిషాల నిడివితో ఉన్న ఈ ట్రైలర్‌లో ఇది రెండో స్వాతంత్ర్య పోరాటం అంటూ సేనాపతిగా కమల్ హాసన్ నట విశ్వరూపం చూపించారు.

## మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు ప్రమాణ స్వీకారోత్సవానికి బిజెపి నేతలు తరలి వెళ్లారు.



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 25: మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు ప్రమాణ స్వీకారోత్సవానికి బిజెపి మెదక్ మెదక్ నియోజకవర్గం ఇన్చార్జి నిజాంపేట్ జెడ్పిటిసి సభ్యుడు పంజ.విజయ్ కుమార్, శంషాబాద్ విమానాశ్రయం నుండి ఢిల్లీ మంగళవారం ఉదయం వెళ్ళారు.వారితో బిజెపి సీనియర్ నాయకులు శంకర్ గౌడ్,గోపరి భరత్ కుమార్ లు ఉన్నారు.

# తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ.


**– అక్రిడేటెడ్ జర్నలిస్టుల బస్ పాస్ గడువు పొడిగింపు**

**– ఆన్‌లైన్‌లో బస్ పాస్ దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం.**

తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 25: రాష్ట్రంలోని అక్రిడేటెడ్ జర్నలిస్టుల రాయితీ బస్ పాసుల గడువును తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్‌ఆర్టీసీ) పొడిగించింది. ప్రస్తుత బస్ పాస్‌ల గడువు ఈ నెల 30తో ముగుస్తోంది. తాజాగా సెప్టెంబర్ 30 వరకు మూడు నెలల పాటు జర్నలిస్టుల అక్రెడిటేషన్ కార్డుల కాలపరిమితిని పొడిగిస్తూ తెలంగాణ సమాచార,పౌర సంబంధాల శాఖ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు బస్ పాస్‌ల గడువును మూడు నెలల పాటు టీజీఎస్‌ఆర్టీసీ పొడిగించింది.అక్రిడేటెడ్ జర్నలిస్టుల రాయితీ బస్ పాసుల దరఖాస్తు స్వీకరణ ప్రక్రియ నేటి నుంచి ప్రారంభమైంది. కాలపరిమితి పొడిగించిన ఈ బస్ పాస్‌లను గతంలో మాదిరిగానే లింక్ పై క్లిక్ చేసి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తుల్లో జర్నలిస్టుల వ్యక్తిగత వివరాలను నమోదు చేయడంతో పాటు ఫొటో, అక్రిడిటేషన్ కార్డులను విధిగా అప్‌లోడ్ చేయాలి. బస్ పాస్ కలెక్షన్ సెంటర్‌ను ఎంపికచేసుకోవాలి.ఈ దరఖాస్తులను సమాచార, పౌరసంబంధాల శాఖ ఆన్ లైన్ లో ధృవీకరించిన తర్వాత జర్నలిస్టులకు బస్ పాస్‌లను టీజీఎస్‌ఆర్టీసీ జారీ చేస్తుంది.

ప్రజా సంబంధాల అధికారి టీజీఎస్‌ఆర్టీసీ మెదక్.

# రామాయంపేట మున్సిపల్ పట్టణ పరిధిలో లారీ బోల్తా.



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 24: మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపల్ పట్టణ పరిధిలోని నేషనల్ హైవే 44 నుండి, కోమటిపల్లి గ్రామానికి మల్లింపు వద్ద అనేకమైన యాక్సిడెంట్ లు కావడం జరుగుతుంది. ఈ విషయంలో హైవే పైన కూడా ధర్నా చేయడం జరిగింది. ఈ గ్రామానికి సంబంధించిన ప్రజలు గాని, ఇతర గ్రామాలకు సంబంధించిన ప్రజలు గాని ఇక్కడ యాక్సిడెంట్ అవ్వడం వల్ల చనిపోవడం జరుగుతుంది. కోమటిపల్లి గ్రామంలో, మోడల్ స్కూల్, కస్తూర్బా హాస్టల్, ఇక్కడ ఉన్నవి. నిత్యం విద్యార్థులు రాకపోకలు నిర్వహించడం జరుగుతుంది. పట్టణ పరిధిలో ఉన్న అన్ని గ్రామాల పిల్లలు కాడికి చదువుకోవడం కోసం రావడం రావడం జరుగుతుంది. వారు ఈ రోడ్డు దాటాలంటే ప్రణాలు అరచేతుల్లో పెట్టుకోండి ఇక్కడ ఉంది. అని గ్రామాల ప్రజలు ఆవేదన తెలియజేయడం జరుగుతుంది. అధికారం చర్యలు తీసుకొని ఇక్కడ సమస్యను పరిష్కరించాలని భావితరాల విద్యార్థుల పట్ల విన్నపం తెలియజేశారు.

# యూకే జైలు నుంచి విడుదలైన అసాంజే

బ్రిటన్‌లో జైలు శిక్ష అనుభవిస్తున్న వికీలీక్స్ వ్యవస్థాపకుడు జూలియన్ అసాంజే విడుదలయ్యారు. %ఖూ% రహస్య సమాచారాన్ని సేకరించిన ఆరోపణలపై నేరాన్ని అంగీకరించడానికి అసాంజే సిద్ధమయ్యాడు. దీనిపై అమెరికాతో ఒప్పందం కుదుర్చుకున్న అనంతరం విచారణకు హాజరు కావాల్సిందిగా యూకే కోర్టు అతడిని విడుదల చేసింది. 2010లో అఫ్గాన్, ఇరాక్‌లో %ఖూ% యుద్ధాలకు సంబంధించిన సీక్రెట్ డాక్యుమెంట్లను వికీలీక్స్ రిలీజ్ చేయడం అప్పట్లో సంచలనమైంది.

# నిత్యం 3 ఖర్జూరాలను తింటే ఏమవుతుందో తెలుసా..?



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 25: రంజాన్ మాసం వచ్చిందంటే చాలు చాలా మంది ముస్లింలు ఖర్జూర పండ్లను తింటారు. ఎందుకంటే రోజంతా ఉపవాసం ఉండి సాయంత్రం పూట దీక్ష ముగియగానే ఖర్జూర పండ్లను తింటే వాటితో త్వరగా శక్తి అందుతుంది. దీంతో ఉత్సాహం, ఉత్తేజం వస్తాయి. అయితే నిజానికి ఖర్జూర పండ్లను రంజాన్ సమయంలో కేవలం ముస్లింలు మాత్రమే కాదు, మామూలు సమయాల్లోనూ ఎవరైనా దీన్ని రోజూ తినవచ్చు. నిత్యం కేవలం 3, 4 ఖర్జూర పండ్లను తింటున్నా దాంతో మనకు బోలెడు ప్రయోజనాలు కలుగుతాయి. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం. ఖర్జూరాల్లో ఐరన్ అధికంగా ఉంటుంది. రోజూ వీటిని తినడం వల్ల శరీరానికి ఐరన్ ఎక్కువగా అందుతుంది. దీంతో హిమోగ్లోబిన్ వృద్ధి చెందుతుంది. తద్వారా రక్తం పెరుగుతుంది. అనీమియా సమస్య నుంచి బయట పడవచ్చు. ముఖ్యంగా మహిళలు నిత్యం ఖర్జూరాలను తింటే చాలా మంచిది. వారిలో కలిగే రక్తహీనత సమస్య త్వరగా పోతుంది. కాల్షియం కూడా ఖర్జూరాల్లో ఎక్కువగానే ఉంటుంది. దీని వల్ల ఎముకలు దృఢంగా మారుతాయి. ఎముకలకు పటుత్వం కలుగుతుంది.

.బాలింతలు ఖర్జూరాలను తింటే పాలు ఎక్కువగా పడతాయి. .గర్భిణీలు ప్రసవానికి ఒక నెల ముందు నుంచి రోజూ ఖర్జూరాలను తింటే దాంతో ప్రసవ నొప్పులు తగ్గుతాయి. రక్త స్రావం తగ్గుతుంది. . నిత్యం ఖర్జూరాలను తింటుంటే రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ కంట్రోల్‌లో ఉంటుంది.

గుండె సమస్యలు రావు. ఖర్జూరాల్లో పాస్ఫరస్ ఎక్కువగా ఉంటుంది.ఇది మెదడుకు చాలా మంచిది. మెదడును ఉత్తేజంగా, యాక్టివ్‌గా ఉంచుతుంది. ఎదిగే పిల్లలకు నిత్యం ఖర్జూరాలను ఇస్తే మంచిది. దీంతో ఎదుగుదల సరిగ్గా ఉంటుంది. పోషణ సరిగ్గా అందుతుంది. .గ్యాస్,అసిడిటీ, అజీర్ణం వంటి సమస్యలు పోతాయి.


## అచ్చంపేట పట్టణంలోని 213 సర్వేనెంబర్ లోని ఇండ్ల స్థలాలను పట్టాలు ఉన్న పేదలకు ఇవ్వాలని సిపిఎం పార్టీ డిమాండ్.




తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూన్ 25): సిపిఎం పార్టీఅచ్చంపేట మండల కమిటీ ఆధ్వర్యంలో అచ్చంపేట పట్టణంలోని 213 సర్వే నెంబర్ లో గల ఇండ్ల స్థలాలను పట్టాలు ఉన్న పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేసస్తూ మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆ స్థలంలోనే జెండాలు పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథితులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్. దేశ నాయక్ సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం.శంకర్ నాయక్ మాట్లాడుతూ 2007లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేసిన సందర్భంగా అప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి పేదలకు ఇండ్ల స్థలాల పట్టాలు అందజేశారని, కానీ 2014లో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం పేదల అనుమతి లేకుండా అట్టి లేఔట్లను చెడగొట్టి డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేశారు. నాడు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అర్హులైన పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశామని కానీ టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా ఉన్న గువ్వల బాలరాజు సిపిఎం పార్టీ చెప్పిన వినకుండా చాలామందికి అనర్హులకే డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించినారని అన్నారు. పేదలు చాలామంది నిరాశ్రయులైనారు.ఎన్నికల ముందర ప్రస్తుతము ఉన్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కి 213 సర్వే నెంబర్లు లో పట్టాలు ఉన్న పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని వారి దృష్టికి తీసుకు పోవడం జరిగిందని ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి నేను గెలవగానే పట్టాలు ఉన్న ప్రతి ఒక్కరికి ఇండ్ల స్థలం ఇస్తామని హామీ ఇచ్చారని అన్నారు 8 నెలలు గడుస్తున్న ఇంతవరకు ఎమ్మెల్యే ఏమి చర్య తీసుకోలేదని,ఇప్పటికైనా స్పందించి లబ్ధిదారులకు ఇండ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలని ఎమ్మెల్యేని వారు కోరారు. పట్టాలున్న పేదలకు ఇళ్ల పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వకపోతే పెద్ద ఎత్తున గుడిసెలు వేసుకొని స్థలం ఇచ్చేవరకు పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్ మల్లేష్, నిర్మల, తిరుపతమ్మ, పేదలు,వరలక్ష్మి, సైదులు, మల్లమ్మ, శంకర్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణకు తరలిరండి

**– జనగామ పట్టణ గౌరవ అధ్యక్షులు మోటే శ్రీశైలం**



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి జూన్ 25: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా జులై 4న జనగామ పట్టణంలోని కళ్లెం రోడ్డు కమాన్ పక్కన ఏర్పాటు చేసిన విగ్రహ ఆవిష్కరణకు చేర్యాల ప్రాంతం నుండి కురుమ కులస్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కురుమ సంఘం జనగామ పట్టణ గౌరవ అధ్యక్షులు మోటే శ్రీశైలం తెలిపారు. ఈ సందర్భంగా చేర్యాల పట్టణంలోని బీరప్ప దేవాలయం వద్ద మంగళవారం వాటికి సంబంధించిన కరపత్రాలను కురుమ సంఘం నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం నాడు జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వెట్టి చాకిరికి వ్యతిరేకంగా పోరాడి చరిత్రలోనే రాక్షసరాలతో లిఖించిన అద్భుత సందర్భం అని అన్నారు.

తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఎదురొడ్డి రజాకారుల తుపాకి తూటాలకు నేలకొరిగిన తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, జనగామ జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు కంచె రాములు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.

జులై 4న జరిగే విగ్రహావిష్కరణ సభకు చేర్యాల ప్రాంత కురుమ కులస్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు జూకంటి శ్రీశైలం, దయ్యాల శ్రీనివాస్, యేంద్రు వైకుంఠం కర్రె రాములు, చేర్యాల ప్రాంత కురుమ సంఘం నాయకులు శెవల్ల రాజయ్య, అందె బీరయ్య, అందె నాని బాబు, అందె అశోక్, కామల్ల అనిల్, జంగిలి యాదగిరి, ఈరి భూమయ్య, శెట్టే ఓజయ్య, నంగి కనకయ్య, ఎగుర్ల ఎల్లయ్య, కర్రె రవి, బండారి అంజయ్య, బండారి శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ చారిత్రాత్మక నిర్ణయం

**– హరీష్ రావు రాజీనామాకు సిద్ధంగా ఉండాలి**
**– కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్ముర‌వి**



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి జూన్ 25: రెండు లక్షల రూమమాఫీ చారిత్రాత్మక ఘట్టంగా నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్ముర‌వి పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొమ్ముర‌వి మాట్లాడుతూ.. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ కట్టుబడి అమాలు చేస్తుందని, సీఎం రేవంత్ రెడ్డి రైతు పక్షపాతిగా నిలుస్తూ వారి సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు స్పష్టం చేశారు. రుణమాఫీతో రాష్ట్రంలో 40 లక్షల కుటుంబాలకు ప్రయోజనం జరుగుతుందని, ఇది కిసాన్ న్యాయ సంకల్పాన్ని నెరవేర్చే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక అడుగు వేసిందని తెలిపాడు. రాష్ట్ర ఖజానాపై భారం పడుతున్నప్పటికి చెప్పింది. చేయడమే కాంగ్రెస్ లక్ష్యమని, అయితే సంపదను కొల్లగొట్టిన కేసీఆర్ కుటుంబానికి పేద ప్రజల ఉసురు తగులుతుందని ఎద్దేవా చేశారు. ముఖ్యంగా ఆగస్టు 15లోగా రుణమాఫీ వర్తింపచేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించగా, రుణమాఫీ చేస్తే తాను సిద్దిపేట ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ప్రకటించిన హరీష్ రావు అందుకు సిద్ధంగా ఉండాలని సవాల్ చేశారు. గత యూపీఏ ప్రభుత్వ హయాంలో సైతం రూ. 70 వేలకోట్ల రుణమాఫీ చేసినట్లు గుర్తు చేశారు. వరంగల్ వేదికగా ప్రకటించిన పంట రుణమాఫీ వర్తంపజేసిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి రాష్ట్రంలోని ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని వివరించారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికై నూతన విప్లవం !

**– కామ్రేడ్ ఎం.వి. ప్రసాద్, వసంత అక్కల 19 వ వర్ధంతి సభ..**
**– సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లెపల్లి ప్రభాకర్ స్పష్టం.**

మేడ్చల్ మల్కాజిగిరి / జవహర్ నగర్, జూన్ 25 (తెలంగాణ కెరటం): జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్, వెంకటేశ్వరకాలనీలో గల గ్రుహలక్ష్మీ సేవా సంఘం ఆవరణలో మంగళవారం ఎం.వి.ప్రసాద్, వసంతక్కల 19 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. సభ ప్రారంభంలో ప్రసాద్, వసంతల చిత్రపటాలకు పూలమాలలు వేసి, సంతాప సూచికంగా రెండు నిముషాలు మౌనం పాటించి, ఘనమైన విప్లవ నివాళులు అర్పించారు. అనంతరం ఆపరేషన్ కగార్ పేరుతో చత్తీస్ ఘడ్ లో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆదివాసి గిరిజన ప్రజలపై అంతిమ యుద్ధాన్ని వెంటనే ఆపాలని, జనశక్తి కూర రాజన్న విప్లవోద్యమంలో చేసిన రాజకీయ హత్యలపై ఆత్మ విమర్శ చేసుకొని, భారత విప్లవ ప్రజానీకానికి భహిరంగ క్షమాపణలు చెప్పాలని ఐపివైఎల్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి బానోత్ సంతోష్ నాయక్ సభలో ప్రవేశపెట్టి తీర్మానించారు. ఐపిఓడబ్ల్యూ మెరుగు పుణ్యవతి అధ్యక్షతన నిర్వహించిన వర్ధంతి సభలో మాట్లాడుతూ.. దోపిడి, పీడన, అణిచి వేతలకు వ్యతిరేకంగా భూమి, భుక్తి, విముక్తి కోసం పోరాడిన గోదావరి లోయ విప్లవ ప్రతిఘటనోద్యమ నాయకులు కామ్రేడ్ ఎం.వి.ప్రసాద్, వసంతక్కలు పీడిత ప్రజలకు ప్రియమైన నేతలని సిపిఐ(ఎం.ఎల్) చంద్ర పుల్లారెడ్డి పార్టీ, కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లెపల్లి ప్రభాకర్ అని కొనియాడారు. సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ జిల్లాల వారిగా ప్రసాదన్న, వసంతక్కల వర్ధంతి సభలు, సమావేశాల నిర్వహణలో భాగంగా సభలో ఎం.ప్రభాకర్ తో పాటు, భారత రైతు-కూలీ సంఘం, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి నకిరేకంటటి చిట్టిబాబు, భారత ప్రగతిశీల మహిళా సంఘం (ఐపిఓడబ్ల్యూ) జాతీయ కన్వీనర్ సంపంగి పద్మ, రాష్ట్ర కార్యదర్శి పెర్క సునీత,



ఇఫ్టూ (శ్రామిక స్పందన) జాతీయ కార్యదర్శి షేక్ షావలి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి కె.నర్సన్న, ధక్షిణ భారతదేశ రాజకీయ సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు మహ్మద్ రషీద్ ద్రావిడ మరియు నేతప్ప, మైమూద్, సిద్ధిరాజు, బడిగే వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు జరిపించాలని వినతిపత్రం అందజేత



తెలంగాణ కెరటం, జూన్ 25, మందమర్రి: మందమర్రిలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని కోరుతూ మంగళవారం మందమర్రి మున్సిపల్ కమిషనర్ ఎంపీడీవోకు ఎన్నికల సాధన జేఏసీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ సభ్యులు మాట్లాడుతూ మందమర్రిలో 31 సంవత్సరాలుగా పాలకవర్గం లేక పరిపాలన అస్తవ్యస్తంగా మారిందని ప్రజా సంక్షేమం అభివృద్ధి కుంటుపడిందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల విషయంపై ప్రభుత్వం దృష్టికి విషయాన్ని తీసుకెళ్లాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ సభ్యులు గుడికందుల రమేష్, మేసినేని అరుణ్,కస్తూరి శ్రీనాథ్ చారి రామంచ తిరుపతి, ఎండీ ముజాహిద్,పాలమాకూల భీమ్ సేన్ , బుబత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వానాకాలం పంటల సాగుపై అవగాహన

రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ విధానం ద్వారా నేరుగా రైతులకు వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలచే అవగాహన కల్పించడంలో భాగంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ రైతు నేస్తం కార్యక్రమం పేరుపైన ప్రతి మంగళవారం రైతు వేదికల్లో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తుంది అందులో భాగంగా ఈరోజు వానాకాలం లో వివిధ పంటల సాగు విధానం చీడపీడల నివారణ ఎరువుల యాజమాన్యం వంటి అంశాలపై ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ వారిచే వివిధ యూట్యూబ్ వీడియోలను ప్రదర్శించడంతోపాటుగా రైతులతో నేరుగా చర్చించి వారి సందేహాలను నివృత్తి చేయడం జరిగింది ముఖ్యంగా ఈ వానాకాలం సాగుకు సంబంధించి తొలి దశలో ఖర్చులకు సంబంధించి విత్తన మరియు ఎరువులు పురుగుమందుల యజమాన్యం నిమిత్తం రైతుకు ఆర్థికంగా సహాయం అందించే విధంగా రైతు భరోసా కార్యక్రమం ద్వారా ఆర్థిక చేయూత అందించే ఉద్దేశంతో రాష్ట్రస్థాయిలో విధివిధానాలను రూపొందిస్తున్నారు అందులో భాగంగా ప్రథమంగా నేరుగా క్షేత్రస్థాయిలోని రైతుల అభిప్రాయాలను సేకరించి ఏ విధంగా రైతు భరోసా కార్యక్రమం కింద ఆర్థిక చేయూతనిస్తే ఎక్కువ మంది రైతులకు లాభాలు చేకూరుతాయో ఎన్ని ఎకరాల వరకు రైతు భరోసా ఇస్తే ఎక్కువ రైతులకు లబ్ధి చేకూతుందో వంటి అంశాలను క్షేత్రస్థాయిలోని రైతులతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు మాట్లాడడం జరిగింది అదేవిధంగా ప్రతి రైతు వేదిక లో ఈ సమావేశానికి హాజరైనటువంటి రైతుల యొక్క అభిప్రాయాలను రాతపూర్వకంగా సేకరించి రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారులకు అందజేయాలని క్షేత్రస్థాయిలో పని చేస్తున్నటువంటి జిల్లా వ్యవసాయ అధికారి సహాయ వ్యవసాయ సంచాలకులు మండల వ్యవసాయ అధికారులు వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు ఆదేశించడం జరిగింది. ఈరోజు రామాయంపేట రైతు వేదిక నందు నిర్వహించినటువంటి రైతు నేస్తం అవగాహన కార్యక్రమానికి సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీమతి వసంత సుగుణ మండల వ్యవసాయ అధికారులు రాజ్ నారాయణ హరిప్రసాద్ టెక్నికల్ వ్యవసాయ అధికారి సతీష్ మరియు రామాయంపేట వ్యవసాయ డివిజన్ చెందిన రైతులు మరియు వ్యవసాయ విస్తీర్ణాధికారులు పాల్గొనడం జరిగింది అనంతరం రైతులకు ఈ వాడాకాలంలో ప్రభుత్వం ద్వారా అందించే వివిధ పథకాల గూర్చి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది.

# ఆగస్టు 15 లోపు రుణమాఫీ రైతులకు చేయడం జరుగుతుంది.

**– టిపిసిసి అధికార ప్రతినిధి పల్లె రామచంద్ర గౌడ్.**



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 25: మెదక్ జిల్లా రామాయంపేట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏదైతే ప్రతిష్టాత్మకంగా తీసుకొని రైతులకు రూపాయలు రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో తీసుకునే నిర్ణయాన్ని 15 ఆగస్టు లోపు మాట ఇచ్చిన ప్రకారం కట్టుబడి రుణమాఫీ చేయడం జరుగుతుంది అందులో భాగంగా సవాల్ విసిరిన మాజీ మంత్రివర్యులు హరీష్ రావు వెంటనే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా సమర్పించవలసిందిగా డిమాండ్ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామచంద్రన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ జిల్లా కన్వీనర్ విప్లవ కుమార్, సుంకోజు దామోదర్ చారి, మెగమ్మ గారి శంకరయ్య బైరం శంకర్ ఆశాది రాజు, కోనాపూర్ సొసైటీ డైరెక్టర్ మామిడి సిద్ధరాములు తదితరులు పాల్గొన్నారు.

# వానాకాలం పంటల సాగుపై అవగాహన.

**– రామాయంపేట వ్యవసాయ శాఖ అధికారి రాజు నారాయణ.**





రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ విధానం ద్వారా నేరుగా రైతులకు వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలచే అవగాహన కల్పించడంలో భాగంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ రైతు నేస్తం కార్యక్రమం పేరుపైన ప్రతి మంగళవారం రైతు వేదికల్లో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తుంది అందులో భాగంగా ఈరోజు వానాకాలం లో వివిధ పంటల సాగు విధానం చీడపీడల నివారణ ఎరువుల యాజమాన్యం వంటి అంశాలపై ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ వారిచే వివిధ యూట్యూబ్ వీడియోలను ప్రదర్శించడంతోపాటుగా రైతులతో నేరుగా చర్చించి వారి సందేహాలను నివృత్తి చేయడం జరిగింది ముఖ్యంగా ఈ వానాకాలం సాగుకు సంబంధించి తొలి దశలో ఖర్చులకు సంబంధించి విత్తన మరియు ఎరువులు పురుగుమందుల యజమాన్యం నిమిత్తం రైతుకు ఆర్థికంగా సహాయం అందించే విధంగా రైతు భరోసా కార్యక్రమం ద్వారా ఆర్థిక చేయూత అందించే ఉద్దేశంతో రాష్ట్రస్థాయిలో విధివిధానాలను రూపొందిస్తున్నారు. అందులో భాగంగా ప్రథమంగా నేరుగా క్షేత్రస్థాయిలోని రైతుల అభిప్రాయాలను సేకరించి ఏ విధంగా రైతు భరోసా కార్యక్రమం కింద ఆర్థిక చేయూతనిస్తే ఎక్కువ మంది రైతులకు లాభాలు చేకూరుతాయో ఎన్ని ఎకరాల వరకు రైతు భరోసా ఇస్తే ఎక్కువ రైతులకు లబ్ధి చేకూతుందో వంటి అంశాలను క్షేత్రస్థాయిలోని రైతులతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడడం జరిగింది. అదేవిధంగా ప్రతి రైతు వేదిక లో ఈ సమావేశానికి హాజరైనటువంటి రైతుల యొక్క అభిప్రాయాలను రాతపూర్వకంగా సేకరించి రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారులకు అందజేయాలని క్షేత్రస్థాయిలో పని చేస్తున్నటువంటి జిల్లా వ్యవసాయ అధికారి సహాయ వ్యవసాయ సంచాలకులు మండల వ్యవసాయ అధికారులు వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు ఆదేశించడం జరిగింది. మంగళవారం రామాయంపేట రైతు వేదిక నందు నిర్వహించినటువంటి రైతు నేస్తం అవగాహన కార్యక్రమానికి సహాయ వ్యవసాయ సంచాలకులు వసంత సుగుణ మండల వ్యవసాయ అధికారులు రాజ్ నారాయణ హరిప్రసాద్ టెక్నికల్ వ్యవసాయ అధికారి సతీష్ రామాయంపేట వ్యవసాయ డివిజన్ చెందిన రైతులు వ్యవసాయ విస్తీర్ణాధికారులు పాల్గొనడం జరిగింది. అనంతరం రైతులకు ఈ వాడాకాలంలో ప్రభుత్వం ద్వారా అందించే వివిధ పథకాల గూర్చి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది.

# అమ్మ ఆదర్శ పాఠశాల క్రింద పాఠశాల తరగతి గదులలో ఏర్పాటు చేసిన ట్యూబులైట్స్, ఫాన్స్, తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 25: క్రింద చక్కగా చదువుకుంటున్న విద్యార్థులను పలకరించి వారు అందంగా ఉండడం పట్ల జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సంతోషం వ్యక్తం చేశారు. మంగళవారం తాడ్వాయి మండలం ఎర్రపహడ్ లోని జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో చేపట్టిన త్రాగునీరు, విద్యుత్, టాయిలెట్స్, మరమత్తు పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేస్తూ మిగిలిన పనులను రేపటిలోగా పూర్తి చేయువలసినదిగా ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాలలో 3 లక్షల 85 వేల ఖర్చుతో చేపట్టిన టాయిలెట్ బ్లాక్స్, ఓవర్ హెడ్ ట్యాంక్, నల్లాలు, విద్యుద్దీకరణ, ఫాన్స్ ఏర్పాటు పనులను, ప్రాథమిక పాఠశాలలో లక్ష 15 వేల ఖర్చుతో చేపట్టిన మౌలిక వసతులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేస్తూ బుధవారం లోగా పనులు పూర్తి చేసి నివేదిక అందించాలన్నారు. మహిళా సమాఖ్య సభ్యులతో పనులు నాణ్యతతో చేపట్టారా అని వాకబు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రహిమోద్దీన్, ఎంపిడిఓ సాజిద్ అలీ, పంచాయతీ రాజ్ డిప్యూటీ ఈఈ వీరానంద్, ఎంఈఓ రామస్వామి, ప్రధానోపాధ్యాయులు సంగారెడ్డి, స్వరూపారాణి, తదితరులు పాల్గొన్నారు.

# హైడ్ అండ్ సీక్ బిస్కెట్ ప్యాకెట్లలో పురుగులు

ఏపీలో ఓ వ్యక్తి కొన్న బిస్కెట్ ప్యాకెట్‌లో పురుగులు దర్శనమిచ్చాయి. కర్నూల్ జిల్లా ఆదోని ఎంఎం కాలనీకి చెందిన మనోజ్ కుమార్ దుకాణానికి వెళ్లి తన పిల్లలకి హైడ్ అండ్ సీక్ బిస్కెట్ ప్యాకెట్ తెచ్చాడు. పిల్లలకి తినిపిద్దామని ప్యాకెట్ ఓపెన్ చేసి చూడగా అందులో పురుగులు రావడంతో ఒక్కసారిగా కంగుతిన్నాడు.

దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# రైతు భరోసా కార్యక్రమం పటిష్టవంతంగా అమలు చేయడంపై విధివిధానాలు ఖరారు



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 25: .చేయుటకు రైతుల నుంచి సలహాలు, సూచనలు స్వీకరిస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంగళవారం నిర్వహించిన రైతు నేస్తం దృశ్య మాధ్యమం కార్యక్రమంలో రైతు భరోసా, ప్రస్తుత వానాకాలంపంటలపై శాస్త్రవేత్తలతో సూచనలు అందించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ ప్రభుత్వ ధనం వృథం కావద్దనే ఉద్దేశ్యంతో రైతు భరోసా కార్యక్రమం మరింత పకడ్బందీగా, సమర్థవంతంగా, జాగ్రత్తగా అమలుచేయుటకు ప్రభుత్వం రైతుల నుంచి సలహాలు, సూచనలు తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా అమలు చేయడంపై అందరి సూచనలు పరిగణలోకి తీసుకొని సబ్ కమిటీ తో చర్చించి జులై 15 లోగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. పలు జిల్లాల రైతు వేదికల నుంచి రైతులు 10 ఎకరాల వరకు రైతు భరోసాను అమలు చేయాలని అభిప్రాయం వ్యక్తం చేశారని అన్నారు. సామాజిక మాధ్యమాలలో వస్తున్న అపోహలను నమ్మవద్దని, రైతులకు పూర్తి న్యాయం చేకూరేవిధంగా ప్రభుత్వ నిర్ణయాలు ఉంటాయని మంత్రి తెలిపారు.ఎంత విస్తీర్ణం పంటలు పండిస్తే అంత విస్తీర్ణానికి రైతు భరోసా అందించాలని, పరిమితి విధిస్తే అంత లోపే పంటలు వేసే అవకాశముందన్నారు. అదేవిధంగా కౌలుదారులకు, రైతులకు రైతు భరోసాను సగం సగం అందించాలని, నిజంగా వ్యవసాయం చేస్తున్న అందరికి సకాలంలో రైతు భరోసా అందించాలని పలువురు అభిప్రాయపడ్డారు. ఏక కాలంలో రెండు లక్షల రుణమాఫీ, వరి ధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తూ షరతులు లేకుండా రుణమాఫీ వర్తిపచేయాలని,వ్యవసాయ అనుబంధ పనులకు ఉపాధి హామి పనులను అనుసంధానం చేయాలని కోరారు. ప్రతి పంటకు ప్రభుత్వం గిట్టుబాటు ధరతో కొనుగోలు చేయాలని, పాడిపరిశ్రమను ప్రోత్సహించాలని ఎర్రపహడ్ రైతు దేవిరెడ్డి విఠల్ రెడ్డి దృశ్య మాధ్యమం ద్వారా తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ రైతులతో మాట్లాడుతూ ఆర్గానిక్ పంటలకు మంచి డిమాండ్ ఉందని, ఆ దిశగా పంటలు సాగు చేయాలన్నారు. మార్కెటింగ్ అవకాశాల మేరకు వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టిపెట్టాలని సూచించారు. మహిళా రైతులు కూడా ముందుకువచ్చి పంటలు సాగు చేయాలన్నారు. అన్నదాతకు ఆలంబనగా రాష్ట్ర ప్రభుత్వం రైతు నేస్తం ద్వారా రైతులకు అధిక దిగుబడులు సాధించడంలో మెళకువలు, సలహాలు, సూచనలు, సాంకేతిక ఉపకరణాల వినియోగంపై అవగాహన కలిగిస్తున్నదని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి మంగళవారం నిర్వహించే రైతునేస్తం కార్యక్రమంను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి భాగ్యలక్ష్మి, ఎడిఎ వీరాస్వామి, ఏ.ఓ. శ్రీకాంత్, ఏఈవో రాకేష్, తహశీల్దార్ రహిమోద్దీన్, ఎంపిడిఓ సాజిద్ అలీ, ఎఎంసి డైరెక్టర్ కపిల్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో సమావేశమైన ముఖ్యమంత్రి, మంత్రులు, ఎంపీలు.



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 25: డిల్లీలోని తెలంగాణ ముఖ్యమంత్రి అధికార నివాసంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి దీపాదాస్ మున్షీ,రాష్ట్ర మంత్రులు, ఎంపీ లు, శాసనసభ్యులు,నాయకులతో మాజీ శాసన సభాపతి,మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యుడు పోచారం శ్రీనివాస రెడ్డి,ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి నాయకులు పోచారం, సురేందర్ రెడ్డిలు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ఇండియన్ రెడ్ క్రాస సొసైటీ కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో బిబిపేట్ మండల రెడ్ క్రాస్ వారి సహకారంతో మెగా ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 25: మండల కేంద్రంలోని వాసవి క్లబ్ లో 60 సంవత్సరాలు పైబడిన వారికి మెగా ఆరోగ్య శిబిరము లో ఈ సి జీ, ఈజీ ట్రస్ట్ రక్త పరీక్షలు 105 మందికి చేయడము జరిగినది. ఉచితంగా మందులు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్ ఎం రాజన్న జిల్లా వైస్ చైర్మన్ ఎ.నాగరాజు గౌడ్ సెక్రెటరీ బి రఘుకుమార్ కరస్పాండెంట్ పీవీ నరసింహం జిల్లా హెల్త్ కోఆర్డినేటర్ డాక్టర్ విక్రమ్ కుమార్ మండల చైర్మన్ బాశెట్టి నాగేశ్వర్ వైస్ చైర్మన్ స్వామి ,వాసవి క్లబ్ ప్రతినిధులు యాదగిరి, శ్రీనివాస్, రాంచెంద్రం, ప్రసాద్, రాజశేఖర్, ఆంజనేయులు,ల్యాబ్ టెక్నీషియన్ సుమన్,ఏఎన్ఏం లు ,ఆశ వర్కర్లు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రైతు రుణమాఫీ నిర్ణయం పై సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన

### – ఎన్డీసీసీబీ డైరెక్టర్ మోత్కు భూమన్న



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 25 : కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో రైతులకు ఉన్న రెండు లక్షల రుణాలు మాఫీ చేస్తామని క్యాబినెట్ ఆమోదం తెలపడంతో రైతాంగానికి ఎంతో మేలు జరుగుతుందని ఎన్డీసీసీబీ డైరెక్టర్ మోత్కు భూమన్న హర్షం వ్యక్తం చేశారు రైతు ఆర్థికంగా ఎదగడానికి సహకరిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు పక్షపాతి కనుకనే ఇచ్చిన మాటప్రకారం రైతులకు పెద్దఎత్తున లబ్ది చేకూర్చే నిర్ణయం తీసుకున్నాడని ఇది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ రైతుల పక్షాన పనిచేస్తుందని మరియు పేధల పక్షాన వారి అబివృద్ధి ని ఆకాంక్షించిదని సీఎం రేవంత్ రెడ్డికి డిసిసిబి డైరెక్టర్ మోత్కు భూమన్న కృతజ్ఞతలు తెలిపారు.

## డైలీ మార్కెట్ ను పరిశీలించిన మున్సిపల్ చైర్పర్సన్ ఇందు ప్రియ



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 25: కామారెడ్డి పట్టణంలోని డైలీ మార్కెట్, సుభాష్ రోడ్ లను మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ సందర్శించారు. సుభాష్ రోడ్ లో ఉన్న ట్రాఫిక్ సమస్య నివారించేందుకు మున్సిపాలిటీ చర్యలు చేపడ్తమని మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియ అన్నారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ఉండేందుకు చిరు వ్యాపారస్తులు రోడ్డు మీద ఉండకుండా చూడాలన్నారు. ప్రజలు ఇబ్బందుల పాలు కాకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. ట్రాఫిక్ సమస్యను దృష్టిలో పెట్టుకొని చిరు వ్యాపారులకు కాలి స్థలాలలో పెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుజాత, కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు, ముప్పారపు ఆనంద్, పంపరి శీను, ప్రసన్న, రాజు నాయక్, అంజన్ రెడ్డి, మరియు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# ధరణి దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయండి..

### – అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి సంబంధిత అధికారులకు ఆదేశాలు.





మేడ్చల్ మల్కాజిగిరి / కలెక్టరేట్, జూన్ 25 (తెలంగాణ కెరటం): కీసర మండలంలోని ఆర్డీవో కార్యాలయంను మంగళవారం సందర్శించారు. ధరణి దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్ణీత గడువులోగా ధరణికి సంబంధించిన అన్ని దరఖాస్తులను పూర్తి చేయాలని అన్నారు. అన్ని మాడ్యుల్స్ లో దాఖలైన ధరణి దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలని అన్నారు. రెవెన్యూ అధికారులతో పాటు ఆపరేటర్లను కూడా వివరాలు అడిగి తెలుసుకున్నారు. సక్సేషన్, పెండింగ్ మ్యూ టేషన్ వంటి దరఖాస్తులను అవసరమైన రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, డేటా కరెక్షన్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టిన తర్వాతే పరిష్కరించాలని అన్నారు. ప్రభుత్వ భూములను అక్రమంగా కబ్జా చేస్తే క్షేత్రస్థాయిలో పరిశీలించి, వారిపై చట్టపరంగా క్రిమినల్ కేసులు పెట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కీసర ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లాపరిగి పురపాలక సంఘంసీజనల్ వ్యాధుల దృష్ట్యా అప్రమత్తత పురపాలక చైర్మన్ శ్రీ ముకుంద అశోక్ కుమార్ కమీషనర్ వెంకటయ్య కౌన్సిలర్ వారల రవీంద్ర



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 25: పరిగి మున్సిపాలిటీ నందు వర్షాకాలంలో వచ్చే వ్యాధులు మలేరియా,డెంగు చికెన్ గున్య మొదలగు వ్యాధులు రాకుండా నివారణ లో భాగంగా పరిగి మున్సిపాలిటీ నందు 4వ వార్డులో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ రవీంద్ర యాదవ్ సూచనల మేరకు పరిగి మన మున్సిపల్ చైర్మన్ అశోక్ కుమార్ సార్ మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య గారు వార్డ్ కౌన్సిలర్ రవీంద్ర మరియు మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకన్న ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... దోమ లార్వాలను నిర్మూలించ టెన్నిపాస్ అనే మందును నిల్వ ఉన్న నీటిపై పిచికారి చేయించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం డెంగ్యూ మలేరియా వ్యాధుల నుండి అప్రమత్తంగా ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో ఆయా కాలనీవాసులు పురపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# డిప్లొమా ప్రవేశ పరీక్షలకు ఆహ్వానం..

మేడ్చల్ మల్కాజిగిరి / కలెక్టరేట్, జూన్ 25 (తెలంగాణ కెరటం): రెండు సంవత్సరాల (డి ఈ ఐ ఈ డి) డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ (డి పి ఎస్ ఈ) డిప్లొమా ఇన్ ప్రీ- స్కూల్ ఎడ్యుకేషన్ కోర్సుల ప్రవేశాని కై జూన్ 30 లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాధికారిని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.. అర్హత పరీక్షలలో అభ్యర్థులు 50% ఎస్సీ, ఎస్టీ, వికలాంగులకు 45% మార్కులు పొంది ఉండాలని, సెప్టెంబర్ 1వ తేదీ నాటికి 17 సంవత్సరాలు నిండిన వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

జులై 10 రోజున ఆన్లైన్లో పరీక్ష నిర్వహించబడునని వివరాల కోసం సంబంధిత వెబ్సైట్ ద్వారా సందర్శించాలని కోరారు.

## బీడీ కార్మికులకు కనీస వేతన జీవోను విడుదల చేయాలి

### – బీడీ యూనియన్ సిద్దిపేట జిల్లా ఇన్చార్జి తడక లచ్చయ్య డిమాండ్



దుబ్బాక:జూన్25,(తెలంగాణ కెరటం): బీడీ కార్మికులకు కనీస వేతన జీవోను విడుదల చేయాలనీ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ సిద్దిపేట జిల్లా బాధ్యుడు తడక లచ్చయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐ.ఎఫ్.టి.యు) రాష్ట్ర పిలుపులో భాగంగా మంగళవారం దుబ్బాక ఎమ్మార్వోకి డిమాండ్లతో కూడిన వినతపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారం చేపట్టిన తర్వాత కార్మిక వ్యతిరేక విధానాలను వేగవంతం చేసిందన్నారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న అన్ని రకాల కేటగిరీల కార్మికులకు వేతనాలు పెరగవలసిన అవసరం ఉంటుందని అన్నారు. 14 సంవత్సరాల గడిచిన వేతనాలకు బీడీ కార్మికులకు జీవోను ప్రభుత్వం ఇవ్వలేకపోయింది అని ఆరోపించారు. బీడీ తయారీకి తగినంత తుని కాకుండా యాజమాన్యం ఇవ్వడం లేదని బీడీ కార్మికులు తమ వేతనం నుండే ఖరీదు చేసి భర్తీ చేస్తున్నారన్నారు.వెయ్యి బీడీలకు సరిపడినంత తుని కాకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకుడు మొగిలి బిక్షపతి మాట్లాడుతూ, మూడోసారి అధికారం చేపట్టిన తర్వాత మొదటి మీటింగ్ లోనే గతంలో అక్రమంగా తీసుకొచ్చిన లేబర్ కోడ్స్ అమలుకు బిజెపి పూనుకుందన్నారు.గత నాలుగు సంవత్సరాలుగా లేబర్ కోడ్స్ కి వ్యతిరేకంగా దేశ కార్మిక వర్గం పోరాటం చేస్తుంటే దానిని పట్టించుకోకుండా కార్మికుల శ్రమను కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టడానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉవిర్లుదుతుందన్నారు. ఒకవైపు నిత్యవసర సరుకులు ధరలు పెరిగి కార్మిక కుటుంబాల జీవన మనగడ మృగ్యం అవుతుంటే మోడీ వారి ఆదుకునే బాధ్యతనుండి తప్పుకొని వారిని దోపిడీ చేస్తున్నారన్నారు. లేబర్ కోడ్స్ అమల్లోకి వస్తే కార్మికులు వారి హక్కులు కోల్పోతారన్నారు. కార్మికులు సంఘం పెట్టే హక్కు, సమ్మె చేసే హక్కు ఉండదన్నారు. ఎన్నో ఏండ్లుగా పోరాడి సాధించుకున్న హక్కులను మోడీ ప్రభుత్వం గుంజుకుంటుందన్నారు. ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లో ప్రజలు బిజెపి పార్టీని తిరస్కరించినా నరేంద్ర మోడీ ప్రభుత్వానికి బుద్ధి రాలేదన్నారు. కార్మిక సమస్యలను పరిష్కరించాలన్నారు.కార్మిక హక్కులను హరిస్తే కార్మిక వర్గం తిరగబడుతుందన్నారు. తక్షణమే కార్మికుల సమస్యలను పరిష్కరించి వారి డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో బీడీ వర్కర్స్ లక్ష్మి,సంధ్యారాణి,విజయ, అరుణ,సుజాత,చెప్యాల యాదగిరి,బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాల తలంబ్రాలు అందుకున్న మర్కుక్ ఎస్.ఐ మధుకర్ రెడ్డి,

తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి జూన్ 25: భద్రాచల దేవస్థాన కళ్యాణ ముత్యాల తలంబ్రాలను శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక,అధ్యక్షులు రామకోటి రామరాజు మంగళవారం నాడు మర్కులు ఎస్ ఐ మధుకర్ రెడ్డితో పాటు పోలీస్ డిపార్ట్మెంట్ బృందానికి అందజేశారు.ఈ సందర్బంగా ఎస్ ఐ మధుకర్ రెడ్డి మాట్లాడుతూ భద్రాచలం ముత్యాల తలంబ్రాలు అందుకోవడం మా అదృష్టంగా భావిస్తున్నామన్నారు. భద్రాచలం నుండి తీసుకొచ్చి మాకు అందజేయడం మమ్మల్ని కూడా శ్రీరాముని సేవలో తరించే భాగ్యాన్ని కలగజేసిన రామకోటి రామరాజు ధన్యుడన్నాడు.రామకోటి రామరాజు మరెన్నో అద్భుత కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.అనంతరం రామకోటి రామరాజును శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

## వీక్లీ మార్కెట్ సండే మార్కెట్ ఇక్కడ కావడంతో వ్యాపారస్తులకు ఇబ్బంది లు ఎదుర్కొంటున్నారు.



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 25: కామారెడ్డి జిల్లా బిబిపేట్ మండల్ లో వీక్లీ మార్కెట్ సండే మార్కెట్ ఇక్కడ కావడంతో వ్యాపారస్తులకు ఇబ్బంది కలగడంతో ఈరోజు గ్రామపంచాయతీలో నోటీస్ ఇవ్వడం జరిగిందివారు స్పందించి వర్షాకాలం మీకు కూడా ఇబ్బందులు కలుగుతున్నాయని గ్రామపంచాయతీ హామీ ఇచ్చి మొరము వాటర్ రాకుండా క్లీన్ గా చేపిస్తామని గ్రామపంచాయతీ సిబ్బంది హామీ ఇవ్వడంతో వ్యాపారస్తులు వర్షాలకు నందు ఎండకు ఎండుతూమాకు వసతి కల్పించాలని సెటప్ వేసి నాకు సహాయం చేయాలని గ్రామపంచాయతీని కోరడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు నారం రమేష్ మాట్లాడం జరిగింది ఉపాదాక్షులు కొరివి నర్సింలు మాట్లాడడం ఉప్పు శీను కుమ్మరి బాలయ్య ఉప్పు లింగం సుతారి అంజవ్వ గుర్రాల బుచ్చ వడ్నాల మల్లవ్వ కొరివి లక్ష్మివ్వ శివంది బాల్ నర్సవ్వ తదితరులు పాల్గొన్నారు.

## అశోక్ నగర్ 17 వార్డులో నూతన బోరు మోటర్ ను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 25: కామారెడ్డి పట్టణంలోని అశోక్ నగర్ 17వ వార్డులోని హనుమాన్ టెంపుల్ లో నూతన బోర్ మోటర్ ను ప్రారంభించిన కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ, మాట్లాడుతూ వార్డ్ అభివృద్ధికి కృషి చేస్తాను మరియు తాగునీటి సమస్యకు పరిష్కరించడం జరిగింది అవసరమైతే ట్యాంకర్లు కూడా పంపించండి అని మున్సిపల్ అధికారులకు చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో, మున్సిపల్ కమిషనర్ సుజాత, కౌన్సిలర్ అవధూత నరేందర్, మాజీ కౌన్సిలర్ సుధాకర్, వనిత రామ్మోహన్, చాట్ల వంశీ, పాల్గొన్నారు

## వికారాబాద్ జిల్లా: దోమ మండలం కొత్తపల్లి గ్రామంలో విషాదం కుంట చింటూ (20) అనే ఆర్మీ జవాన్ ఆత్మహత్య



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి (జూన్25): ప్రేమించిన యువతి తన ప్రేమను నిరాకరించడంతో మనస్థాపం చెంది బలవన్మరణం. తన పొలంలో చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య. 2023 లో ఇండియన్ ఆర్మీలో సెలక్టై బెంగళూరులో శిక్షణ పూర్తి చేసిన చింటు.. గుజరాత్ లో ఉద్యోగంలో జాయిన్ కావలసి సెలవుపై గ్రామనికి వచ్చిన జవాన్. తన ప్రేమను యువతి ఒప్పుకోకపోవడంతో చింటు బలవన్మరణం..

## తొలి వందే భారత్ స్లీపర్.. వచ్చేది ఆరోజేనా?

దేశంలో మొట్టమొదటిసారిగా వందే భారత్ స్లీపర్ రైలు త్వరలో పట్టాలెక్కనుంది. స్లీపర్ రైలును అందుబాటులోకి తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లుగా అధికారిక వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం వందే భారత్ రైళు చైర్కార్ సర్వీసులను మాత్రమే అందిస్తున్నాయి. ఈ నేపథ్యంలో స్లీపర్ ట్రైన్ను ఆగస్టు 15 నాటికి ప్రజలకు అందుబాటులో తీసుకువచ్చే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.

## బండి సంజయ్ ని కలిసిన అంబటి బాలేష్ గౌడ్



దుబ్బాక:జూన్25,(తెలంగాణ కెరటం): కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన బండి సంజయ్ కుమార్ను ఢిల్లీలోని ఆయన నివాస గృహంలో దుబ్బాకకు చెందిన బీజేపీ సీనియర్ నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అంబటి బాలేష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కరీంనగర్ ఎంపీగా రెండవసారి భారీ మెజార్టీతో గెలిచి కేంద్ర మంత్రివర్గంలో చోటు దక్కించుకున్నందుకు బాలేష్ గౌడ్ అభినందనలు తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి జూన్ 25: సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చేబర్తి గ్రామంలో బొమ్మని నర్సమ్మ కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం రోజు మధ్యాహ్నం మరణించింది.మొబైల్ ఫోన్ ద్వారా విషయం తెలుసుకున్న మర్కుక్ మండల వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి బాధిత కుటుంబానికి 5,000 రూపాయల ఆర్థిక సహాయం స్థానిక మాజీ సర్పంచ్ ఎర్రబాగు అశోక్,మాజీ ఉప సర్పంచ్ గుర్రాల స్వామి,ల చేతుల మీదుగా అందజేశారు.అలాగే మాజీ ఉప సర్పంచ్ గుర్రాల స్వామి 500,వార్డు సభ్యులు కొండ గాలేష్ 500 రూపాయలు అందజేశారు.వారితో పాటు గ్రామస్తులు బొమ్మని శ్రీహరి తదితరులు ఉన్నారు.

## వికలాంగుల అధ్యక్షులు పోతురాజు సుధీర్ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ లింగ నాయక్ మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది .



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా ప్రతినిధి25: ఈ రోజు భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి వికారాబాద్ జిల్లా కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి నర్సింలు వికారాబాద్ జిల్లా అధ్యక్షులు శ్రీ పోతురాజు సుధీర్ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా సబ్ కలెక్టర్ లింగ నాయక్ ని వివిధ వికలాంగుల సమస్యల పైన కలవడం జరిగింది. ప్రతి నెల ఒకటో తారీకు నుండి 10 తారీకు లోపల ఆసరా పింఛన్లు ఇవ్వాలని బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాలని వికారాబాద్ జిల్లాలోని వికలాంగులకు ప్రత్యేకంగా ఒక వికలాంగుల భవనం ఏర్పాటు చేయాలని ప్రతి వికలాంగునికి పెళ్లితో సంబంధం లేకుండా రేషన్ కార్డు ఇవ్వాలని వికలాంగుల పైన దాడులను ఖండించాలని 2016 చట్టం పసిష్టంగా అమలు చేయాలని ఉన్న బ్యాక్లాగ్ పోస్టులు వెంటనే భర్తు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పిన ప్రకారం వికలాంగులకు 6000 పింఛను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని ప్రభుత్వ పథకాలలో ఐదు శాతం రిజర్వేషన్ వికలాంగులకు ఇవ్వాలని వారిని కోరడం జరిగింది.

## వ్యాధుల కాలాన్ని దృష్టిలో పెట్టుకునివైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.

**– వైద్యాధికారులను ఆదేశించారు.**



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 25: మంగళవారం మెదక్ జిల్లా రేగోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు ముందుగా సిబ్బంది హాజరు పట్టిక,ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలు తదితర విషయాలపై వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేద ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా మెరుగైన వైద్యం అందించే విధంగా దృష్టి సారించాలని వ్యాధులు కాలాన్ని దృష్టిలో పెట్టుకునివాటికి అవసరమైన మందులుఅందుబాటులో ఉ ంచుకోవాలని,మలేరియా, డెంగ్యూ వ్యాధుల నుండి ప్రజలను రక్షించడానికి పరిసరాల పరిశుభ్రత వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులలో డాక్టర్లు,సిబ్బంది అందుబాటులో ఉండాలని, ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరగాలని,ఆసుపత్రి ఆవరణ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.మెదక్ జిల్లా ఆసుపత్రుల పనితీరును మెరుగుపరిచి ప్రజల విశ్వాసాన్ని చూడగొనాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట వైద్యాధికారులు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు భరోసా పై రైతుల అభిప్రాయ సేకరణ



తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి జూన్ 25: రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ విధానం ద్వారా నేరుగా రైతులకు వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలచే అవగాహన కల్పించడంలో భాగంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ రైతు నేస్తం కార్యక్రమం పేరుపైన ప్రతి మంగళవారం రైతు వేదికల్లో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తుంది.అందులో భాగంగా మంగళవారం రోజు వానాకాలం లో వివిధ పంటల సాగు విధానం చీడపీడల నివారణ ఎరువుల యాజమాన్యం వంటి అంశాలపై ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ వారిచే వివిధ యూట్యూబ్ వీడియోలను ప్రదర్శించడంతో పాటుగా రైతులతో నేరుగా చర్చించి వారి సందేహాలను నివృత్తి చేయడం జరిగింది.ముఖ్యంగా ఈ వానాకాలం సాగుకు సంబంధించి తొలి దశలో ఖర్చులకు సంబంధించి విత్తన,ఎరువులు పురుగుమందుల యజమాన్యం నిమిత్తం రైతుకు ఆర్థికంగా సహాయం అందించే విధంగా రైతు భరోసా కార్యక్రమం ద్వారా ఆర్థిక చేయూత అందించే ఉద్దేశంతో రాష్ట్రస్థాయిలో విధివిధానాలను రూపొందిస్తున్నారు.అందులో భాగంగా ప్రధమంగా నేరుగా క్షేత్రస్థాయిలోని రైతుల అభిప్రాయాలను సేకరించి ఏ విధంగా రైతు భరోసా కార్యక్రమం కింద ఆర్థిక చేయూతనిస్తే ఎక్కువ మంది రైతులకు లాభాలు చేకూరుతాయో,ఎన్ని ఎకరాల వరకు రైతు భరోసా ఇస్తే ఎక్కువ రైతులకు లబ్ధి చేకూరుతుందో వంటి అంశాలను క్షేత్రస్థాయిలోని రైతులతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడడం జరిగిందని,అదేవిధంగా ప్రతి రైతు వేదిక లో ఈ సమావేశానికి హాజరైనటువంటి రైతుల యొక్క అభిప్రాయాలను రాతపూర్వకంగా సేకరించి రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారులకు అందజేయాలని, క్షేత్రస్థాయిలో పని చేస్తున్నటువంటి జిల్లా వ్యవసాయ అధికారి,సహాయ వ్యవసాయ సంచాలకులు,మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు ఆదేశించడం జరిగింది. మంగళవారం మర్కుక్ రైతు వేదిక నందు నిర్వహించినటువంటి రైతు నేస్తం అవగాహన కార్యక్రమానికి సహాయ వ్యవసాయ సంచాలకులు అనిల్ కుమార్, మండల వ్యవసాయ అధికారులు టి నాగేందర్ రెడ్డి,వసంత రావు,శేష శయన,ప్రగతి ములుగు వ్యవసాయ డివిజన్ చెందిన రైతులు మరియు వ్యవసాయ విస్తీర్ణాధికారులు పాల్గొనడం జరిగింది.అనంతరం రైతులకు ఈ వానాకాలంలో ప్రభుత్వం ద్వారా అందించే వివిధ పథకాల గూర్చి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది.

## తెలంగాణ జిల్లాలో విద్య హక్కు చట్టాన్ని అమలు చేయాలి



తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: కాటేపాగ హుస్సేన్ డిమాండ్ తెలంగాణ రాష్ట్రంలో విద్య హక్కు చట్టం అమలు చేయాలని అనేక పోరాటలు చేస్తున్న సంగతి ప్రజానీకానికి ప్రజాప్రతినిధులకు తెలిసింది కావున ప్రతి తరగతిలో వందకు 25 మంది ఫ్రీ ఎడ్యుకేషన్ సిస్టం అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం కావున తెలంగాణ రాష్ట్రంలో అన్ని ప్రైవేట్ స్కూల్లో ప్రతి వంద మందికి 25 మందికి ఫ్రీ ఎడ్యుకేషన్ సిస్టం ఇంప్లిమెంట్ చేయాలని మేము కోరుతా ఉన్నాం లేనియెడల ప్రతి స్కూల్లో పర్యటించి డిఇఓ ఎమ్మెల్యే వారి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యక్రమం చేస్తామని డిమాండ్ చేస్తున్నాం కావున విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విన్నవించుకోవడం అదేవిధంగా వనపర్తి జిల్లా శాసనసభ్యులు తోడు మేఘారెడ్డి ఇబ్బందుల్లో గురవుతున్నారు దయచేసి విద్య హక్కు చట్టం అమలు చేయాల్సిందిగా మీ అధిష్టానంతో ఒప్పించి పేద పిల్లలకు న్యాయం చేస్తారని కోరుకుంటూ మీ ఉద్యమ నాయకుడు ఈ సమావేశంలో తెలంగాణ ఫీజుల వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కాటప్పాక హుస్సేన్ ... బోయ కుల పోరాట స మితి వనపర్తి జిల్లా నాయకుడు బాలకృష్ణ జిల్లా నాయకుడు శ్రీనివాసులు యాదవ్ తదితరులు పాల్గొని విద్యా హక్కు చట్టాన్ని త్వరలో ప్రతి స్కూల్లో ఇంప్లిమెంట్ చేయాలని లేకపోతే దశలవారీగా ఉద్యమం చేస్తామని వాళ్ళ డిమాండ్ చేశారు

## జిల్లాలో అన్ని పాఠశాలలకు సెలవు..



కామారెడ్డి పట్టణం, జూన్ 26 (తెలంగాణ కెరటం): అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కామారెడ్డి జిల్లా శాఖ ఈనెల 26న అన్ని పాఠశాలలకు తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు బందును ప్రకటిస్తున్నట్టు ఏబీవీపీ జిల్లా నాయకులు రోహిత్ తెలిపారు. బందును ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. తరాల తరబడి ప్రభుత్వాలు మారినప్పటికీ కూడా ప్రభుత్వ పాఠశాలల హీన స్థితి ఇంకా మారలేదని, టీచర్లు లేక స్కావెంజర్ లేక సరిపడా క్లాస్ రూములు లేక విద్యార్థులు ఎంతో ఇబ్బంది పడుతున్నారని, ఇంకోవైపు ప్రభుత్వం అండ చూసుకొని ప్రైవేట్ కార్పొరేట్ శక్తులు విచ్చలవిడిగా తల్లిదండ్రుల దగ్గర ఫీజులు దండుకుంటున్నారని అన్నారు. ఈ ప్రభుత్వం వల్ల విద్యారంగ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. ప్రభుత్వానికి నిరసన సెగ తగిలే విధంగా విద్యారంగ వ్యవస్థ పై ప్రభుత్వం తీరును నిరసిస్తూ నేడు అన్ని పాఠశాల విద్యాసంస్థల బందుకు పిలుపుని ఇవ్వడం జరిగిందని వారు తెలియజేశారు. నేటి బందుకు అన్ని విద్యాసంస్థలు సహకరించి బందును విజయవంతం చేయగలరని వారు కోరారు. కార్యక్రమంలో జిల్లా ఏబీవీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లే అవుట్ లకు 21 రోజులలోగా అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 25: అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి లే అవుట్ కమిటీ సమావేశంలో సభ్యులనుద్దేశించి మాట్లాడుతూ సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిబంధనల మేరకు లే అవుట్ లు ఉన్నాయా? లేవా అని క్షేత్ర స్థాయిలో స్థాయిలో పరిశీలించి నిర్ధారిత సమయంలోగా అనుమతులివ్వాలన్నారు. కామారెడ్డి, ఎల్లారెడ్డి మున్సిపాలిటీ లో 2 చొప్పున లే అవుట్ అనుమతులు పెండింగులో ఉన్నాయని అన్నారు. శుక్రవారం తిరిగి సమావేశమయ్యే నాటికి .ప్రభుత్వ నిబంధనలు మేరకు లే అవుట్ లో అండర్ డ్రైనేజీ, విద్యుత్, సెప్టిక్ ట్యాంక్, ఇంకుడు గుంత, పచ్చదనం, 10 శాతం మార్టిగేజ్ వంటివి పొందుపరిచారా, వాటిని ఏర్పాటు చేస్తున్నారా పరిశీలించాలన్నారు. ప్రధానంగా రెవిన్యూ, నీటిపారుదల, పంచాయతీ రాజ్, రోడ్లు, భవనాలు, మునిసిపాలిటీ, విద్యుత్ శాఖలు తమ పరిధి లో వచ్చే అంశాలను పరిశీలించి వారం రోజులల్లో వివరాలను పొందుపరుస్తూ కలెక్టర్ లాగిన్ కు పంపాలని, అక్కడ పరిశీలించి తుది లే అవుట్ అనుమతికి మునిసిపల్ కమీషనర్ కు పంపడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కామారెడ్డి ఆర్డీఓ రంగనాథ రావు, మునిసిపల్ కమీషనర్ సుజాత, ఆర్ అండ్ బి ఈఈ రవి శంకర్, జిల్లా నీటిపారుదల అధికారి నరసింహ రావు, విద్యుత్ శాఖ ఎస్ ఈ రమేష్ బాబు, కలెక్టరేట్ పర్యవేక్షకులు జ్యోతి తదితరులు పాల్గొన్నారు,

## పాఠశాల విద్యార్థులకు నోటుబుక్స్ అందజేసిన

**– బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తుమ్మల కనకయ్య ముదిరాజ్**



తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి జూన్ 25: సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం శివార్ వెంకటాపూర్ గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు ఎంపిటిసి తుమ్మల లక్ష్మీ నర్సమ్మ,బిఆర్ఎస్ పార్టీ సినియర్ నాయకులు తుమ్మల కనకయ్య ముదిరాజ్ నోట్ బుక్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తూ గత ఐదు సంవత్సరాల నుండి పదవుల తోటి సంబంధం లేకుండా విద్యార్థుల విద్యకు సంబంధించిన అన్ని సౌకర్యాలు అందజేసిన తుమ్మల కనకయ్య ముదిరాజ్ కు కృతజ్ఞతలు తెలిపారు. జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవాలని గ్రామ ప్రజలు ఆకాంక్షించారు.అనంతరం తుమ్మల కనకయ్య ముదిరాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాటశాల లో చదివిన వారే నేడు గొప్ప గొప్ప అధికార పదవుల్లో ఉన్నారని,ప్రభుత్వ పాటశాలల్లో సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉంటారని,చక్కని బోధన ఉంటుందని అన్నారు.విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు.ఉపాధ్యాయులకు,తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని వారు తెలియజేశారు.విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉంటే తీర్చడానికి నా శాయశక్తులా కృషిచేస్తానని అన్నారు.ఈ పాఠశాలలో విద్యార్థులకు మంచి బోధన అందిస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం ఉపాధ్యాయులు తుమ్మల కనకయ్య ముదిరాజును శాలువతో సత్కరించారు.

## ఆపద్బాంధవుల అకాల మరణానికి కుటుంబా సభ్యులకు నేనున్నానంటూ మనో దూరం చెప్పిన ఆనంద్ బాలకృష్ణ



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా తాండూర్ ప్రతినిధి 25: బషీరాబాద్ మండల్ పర్వత్ పల్లి గ్రామంలో తోటి సోదరుని నానమ్మ చనిపోయిన విషయం తెలుసుకున్న అంతక్రియలో పాల్గొన్న రజక సంఘం మిత్రుడు ఆనంద్ వీరేష్ అమ్మ అకాల మరణాన్ని తెలుసుకున్న ఆనంద్ బాలకృష్ణ అనిల్ తోటి మిత్రులు కలిసి ఆ కుటుంబానికి మనోధైర్యం చెప్పిన కార్యకర్తలు నాయకులు తదిరులు పాల్గొన్నారు


## మెదక్ పార్లమెంటు సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేసిన రఘునందన్ రావుకి శుభాకాంక్షలు తెలిపిన

**– ఓబీసీ మోర్చా బీజేపీ ప్రధాన కార్యదర్శి సుంకోజి ప్రవీణ్ కుమార్**



దుబ్బాక:జూన్25,(తెలంగాణ కెరటం): సిద్దిపేట జిల్లా ఓబీసీ మోర్చా బీజేపీ ప్రధాన కార్యదర్శి సుంకోజి ప్రవీణ్ కుమార్ ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ, భవిష్యత్తులో మెదక్ ఎంపీ పదవితో కాకుండా మరిన్ని పదవులు చేపడతారని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు.2020 సంవత్సరంలో దుబ్బాక ఎమ్మెల్యేగా గెలుపొంది దుబ్బాక నియోజకవర్గ అభివృద్దె లక్ష్యంగా నిరంతరం పని చేసినట్లు ఆయన గుర్తు చేశారు.గత మూడు సంవత్సరాలు బీజేపీ ప్రభుత్వం అధికారంలో లేకపోయినా దుబ్బాక నియోజకవర్గం లో అనేక అభివృద్ధి పనులను చేసిన ఘనత రఘునందన్ రావుకె దక్కుతుందన్నారు.సమస్య ఏదైనా తన దృష్టికి తీసుకెళ్తే తనవంతుగా సమస్య పరిష్కారానికి కృషి చేశారన్నారు.మెదక్ పార్లమెంటు సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేసిన మాధవనేని రఘునందన్ రావుకి శుభాకాంక్షలు తెలిపారు.

## నందిని పాల ధరలు పెంపు




కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ రాష్ట్రవ్యాప్తంగా నందిని పాల ధరలను లీటరుపై రూ.2 పెంచింది. బెంగళూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేఎంఎఫ్ చైర్మన్ భీమా నాయక్ ఈ మేరకు ప్రకటన చేశారు. సవరించిన ధరలతో రూ.42గా ఉన్న లీటరు నందిని పాల ధర ఇప్పుడు రూ.44కు చేరింది. పెంచిన ధరలు రేపటి నుంచి అమల్లోకి వస్తాయని తెలిపారు. దీనితో పాటు ప్రతి పాల ప్యాకెట్‌లో 50 పాలను ఎక్కువగా అందించనున్నట్లు వెల్లడించారు.

# రెండు లక్షల రుణ మాఫీ చారిత్రక నిర్ణయం

**– రైతు రుణమాఫీ నిర్ణయం పై సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన**

**– రేకొండ మాజీ ఉపసర్పంచ్ మోర ప్రవీణ్ కుమార్**



తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి జూన్ 25 : కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో రైతులకు ఉన్న రెండు లక్షల రుణాలు మాఫీ చేస్తామని క్యాబినెట్ ఆమోదం తెలపడంతో రైతాంగానికి ఎంతో మేలు జరుగుతుందని ఇది చారిత్రక నిర్ణయం అని మాజీ ఉపసర్పంచ్ మోర ప్రవీణ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు రైతులు ఆర్థికంగా ఎదగడానికి సహకరిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ లకు ధన్యవాదాలు తెలిపారు రైతు ప్రభుత్వం కనుకనే ఇచ్చిన మాటప్రకారం రైతులకు పెద్దఎత్తున లబ్ది చేకూర్చే నిర్ణయం తీసుకున్నారని ఇది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ రైతుల పక్షాన పనిచేస్తుందని మరియు పేధల పక్షాన వారి అబివృద్ధి ని ఆకాంక్షించిందని మాజీ ఉపసర్పంచ్ మోర ప్రవీణ్ కుమార్ ఈ సందర్బంగా ప్రభుత్వానికీ కృతజ్ఞతలు తెలిపారు.

# అక్రమంగా తరలిస్తున్న పది క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత






దుబ్బాక:జూన్25,(తెలంగాణ కెరటం): పేద ప్రజలకు అందాల్సిన రేషన్ బియ్యం తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ రేటుకు రైస్ మిల్లర్లకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు దళారులు. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పెద్ద చీకుడు గ్రామానికి చెందిన యాదగిరి అనే వ్యక్తి బొలెరో వాహనంలో పది క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ వైపు తరలిస్తుండగా రాత్రి పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తున్న నేపథ్యంలో రేషన్ బియ్యాన్ని విక్రయించేందుకు తరలిస్తుండగా పట్టుకున్నారు. బొలెరో వాహనాన్ని నిందితుడు యాదగిరిని పోలీస్ స్టేషన్ కు తరలించి రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లై అధికారులకు అప్పగించారు. ఈ సందర్భంగా ఎలాంటి అనుమతులు లేకుండా రేషన్ బియ్యాన్ని అమ్మేందుకు ఎవరైనా ప్రయత్నిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని దుబ్బాక ఎస్ఐ అన్నారు.

# దొంగ అరెస్ట్ ఆరు ద్విచక్ర వాహనాలు స్వాధీనం

**– దుబ్బాక సిఐ శ్రీనివాస్**



దుబ్బాక:జూన్25,(తెలంగాణ కెరటం): ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడిన నిందుతుడిని పట్టుకోవడం జరిగిందని దుబ్బాక సీఐ శ్రీనివాస్ తెలిపారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 21వ తేదీన చికోడ్ సాయిబాబా దేవాలయం వద్ద ద్విచక్ర వాహనం చివరికి గురైందని ఫిర్యాదు రావడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగిందన్నారు. సీసీ కెమెరాలు ఆధారంగా రామక్కపేట గ్రామానికి చెందిన శ్రీకాంత్ ద్విచక్ర వాహనాన్ని ఎత్తుకెళ్లినట్లు గుర్తించి విచారించడం జరిగిందన్నారు. నిందితుడు సిద్దిపేట పట్టణంలో సైతం ద్విచక్ర వాహనాలతో దొంగిలించిన ఒప్పుకోవడం జరిగిందన్నారు. నిందుతుడి నుండి 6 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించారు. గతంలో సైతం శ్రీకాంత్ భూ%శీ%పల్లి, దుబ్బాక పోలీస్ స్టేషన్ పరిధిలో సెంట్రింగ్ సామాగ్రితో పాటు కిరాణా దుకాణాల్లో దొంగతనాలకు పాల్పడినట్లు సిఐ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గంగరాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల వలన కలిగే నష్టాలు దాని నివారణ మార్గాలు పైన విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించిన

**– దుబ్బాక సిఐ శ్రీనివాస్**



దుబ్బాక:జూన్25,(తెలంగాణ కెరటం): మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం " సందర్భంగా పోలీస్ కమిషనర్ అనురాధ ఆదేశానుసారం దుబ్బాక సిఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో భూంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పోతారెడ్డి పేట్, ఖాజీపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని, విద్యార్థులకు డ్రగ్స్, గంజాయి ఇతర మత్తు పదార్థాల వలన కలిగే నష్టాలు దాని నివారణ మార్గాలు పైన వ్యాసరచన పోటీలు డ్రైవింగ్ ఉపన్యాస పోటీలు నిర్వహించడం జరిగింది. గంజాయి ఇతర మత్తు పదార్థాలకు ఎవరు కూడా బానిస కావద్దని చాలా ప్రమాదమని అవగాహన కల్పించారు. ఫస్ట్ సెకండ్ థర్డ్ వచ్చినవారికి సర్టిఫికెట్లు రేపు అందజేయడం జరుగుతుందన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలో పుస్తకాలు విక్రయించవచ్చు.



తెలంగాణ కెరటం నాగర్కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూన్ 25): ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం మంగళవారం నాగర్ కర్నూల్ డి ఈ ఓ గోవిందరాజు ని కలిసి హైకోర్టు జడ్జిమెంట్ ప్రకారం మరియు జీవో నెంబర్ 91 ప్రకారం లాభా పేక్ష లేకుండా విక్రయించవచ్చని ఆ యొక్క 2016 హైకోర్టు జడ్జిమెంట్ను డి ఓ గారికి అందజేయడం జరిగిందని దాన్ని అనుసరించి ప్రభుత్వం తక్షణమే స్పందించి పుస్తకాల విక్రయానికి ఎలాంటి ఆటంకాలను కలిగించరాదని తస్మా సభ్యులు వినతిపత్రం అందజేశారు. విద్యార్థి సంఘాల నాయకులు ఎవరైనా ప్రైవేట్ పాఠశాలలో ఇబ్బందులు ఉన్నట్లయితే డి ఓ ని సంప్రదించాలి తప్ప నేరుగా పాఠశాలపై దాడి చేస్తే కుదరదని తేల్చి చెప్పారు

# కేసీఆర్ ను కలిసిన గుడాల శేఖర్ గుప్తా



తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి జూన్ 25: తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను మంగళవారం రోజు మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామంలోని లోని కెసిఆర్ వ్యవసాయ క్షేత్రంలో సారథి ఫౌండేషన్ చైర్మన్ గుడాల శేఖర్ గుప్త మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గుడాల శేఖర్ గుప్తా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధకుడు మాజీ ముఖ్యమంత్రి,బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను వారి వ్యవసాయ క్షేత్రంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగిందని,కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి విశేష కృషి చేసిన కెసిఆర్ ఒక మహోన్నత వ్యక్తి అని అన్నారు. ఎంతో ఆప్యాయంగా పలకరించిన కెసిఆర్ కు ధన్యవాదాలు తెలిపారు.

# గోవుర్ అంగన్వాడి సెంటర్లో విద్యార్థుల బరువు తూకం మరియు కొలతలు




తెలంగాణ కెరీటం పిట్లం ప్రతినిధి: కామారెడ్డి జిల్లా పిట్లం మండలం గోవు గ్రామంలోని అంగన్వాడి సెంటర్లో మంగళవారం నాడు విద్యార్థుల బరువు మరియు కొలతలను తీసుకోవడం జరిగిందని అంగన్వాడి సెంటర్ ఉపాధ్యాయురాలు సురేఖ తెలిపారు. ప్రతి విద్యార్థికి పౌష్టిక ఆహారం అందించి విద్యార్థుల యొక్క మానసిక స్థితి కోసం బరువు తూకం కొలతలు వేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆర్మీ జీవన్ చిట్టు మరణించిన విషయం తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ నాయకులు కరణం ప్రహ్లాద్ రావు



వికారాబాద్ జిల్లా తెలంగాణ కెరటం పరిగి ప్రతినిధి 25: దోమ కొత్తపల్లి గ్రామంలో మండలంలో ఆర్మీ జవాన్ రాములు మంగమ్మ కుమారుడు మృతి చెందిన విషయం తెలుసుకున్న మారుతి ఎంత పార్టీ సీనియర్ నాయకులు కరణం ప్రహ్లాద రావు అంతక్రియలో పాల్గొని వాళ్ళ కుటుంబానికి మనోధైర్యం చెప్పి గత 2023లో బెంగళూరులో ఆర్మీ ట్రైనింగ్ పూర్తి చేసుకొని గుజరాత్ జాబ్ కన్ఫామ్ చేసుకొని లోసెలవులు కొత్తపల్లి గ్రామానికి రావడం ప్రేమలు ఇలాంటి సంబంధం లేదు బయదోలను చంపుతానని బెదిరించిన కొంతమంది వ్యక్తుల కోసం ఆత్మహత్య చేసుకోవడం జరిగింది గ్రామస్తులు ఇచ్చిన సమాచారం ఇవ్వడం జరిగింది..

# బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ తో బిఆర్ఎస్ ఎమ్మెల్యేల భేటీ



తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి జూన్ 25: మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి పార్టీ మారడాన్ని పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదని బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ అన్నారు. మంగళవారం రోజు సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలో గల కెసిఆర్ వ్యవసాయ క్షేత్రంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు హరీష్ రావు,వేముల ప్రశాంత్ రెడ్డి,కెపి వివేకానంద గౌడ్, మాగంటి గోపీనాథ్,ముఠా గోపాల్, మాధవరం కృష్ణ రావు,అరికెపూడి గాంధీ, ప్రకాష్ గౌడ్,ఎమ్మెల్సీలు శేరి సుభాష్ రెడ్డి,దండే విట్టల్,మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న,నాయకులు క్యామ మల్లేశం,రాగుల శ్రీధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారితోపాటు లంచ్ చేసిన కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలపై చర్చించారు. ఎవరూ తొందర పడొద్దని అన్నారు. ఇలాంటి పరిణామాలు ఆనాటి వైయస్ హయాంలోనే జరిగాయని,అయినా కూడా మనం భయపడేది లేదని,కేసీఆర్ గుర్తు చేశారు. మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి పార్టీ మారడం పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదని గుర్తు చేశారు. కొందరు ఎమ్మెల్యేలు పార్టీ మారినంత మాత్రాన బిఆర్ఎస్ పార్టీకి వచ్చే నష్టం ఏమీ లేదని స్పష్టం చేశారు. రేపటినుండి వరుసగా ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలతో బెటిలు ఉంటాయని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రేవంత్ రెడ్డి విఫలం అయ్యారని ఆరోపించారు. రాష్ట్రంలో లాండ్ ఆర్డర్ పూర్తిగా దెబ్బతిన్నదని అన్నారు. భవిష్యత్తులో మనకు మంచి రోజులు వస్తాయని ఈ సందర్భంగా వారు తెలిపారు.

# బాలిక విద్యను బలోపేతం చేయడమే కేజీబీవీ లక్ష్యం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.





తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 25: మంగళవారంరేగోడు కేజీబీవీ ని పరిశీలించారు. విద్యార్థినిలకుఅందుతున్నబోధనా విధానాన్ని, మెనూ పరిశీలించారు. ముందుగా విద్యార్థినుల ఉపాధ్యాయుల హాజరు పట్టికలను పరిశీలించారు .అనంతరం విద్యార్థులకు అందుతున్న ఆహార పదార్థాలను మెనూ స్వయంగా పరిశీలించారు. స్టోర్ రూమ్ను పరిశీలించి స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. కూరగాయలు పప్పు దినుసులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉన్నత ప్రాథమిక స్థాయిలలో. ప్రాథమిక స్థాయిలో బోర్డింగ్ సౌకర్యాలతో కూడిన రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేయడం ద్వారా సమాజంలోని వెనుకబడిన సమూహాల బాలికలకు నాణ్యమైన విద్య సాధ్యమయ్యేలా మరియు అందుబాటులో ఉండేలా చేయడం కేజీబీవీ యొక్క లక్ష్యంచెప్పారు.

విద్యార్థినిల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని నాణ్యమైన మెనూ అందించాలని కేజీబీవీఉపాధ్యాయులుసమయపాలన పాటించాలని తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మా నగర్ గ్రామంలో ముగ్గురు పిల్లలను గుర్తింపు: ఎంపీ యుపిఎస్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు



తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి: కామారెడ్డి జిల్లా పిట్లం మండలం తిమ్మా నగర్ గ్రామంలో మంగళవారం నాడు ముగ్గురు పిల్లలను గుర్తించి ఎంపియుపిఎస్ పాఠశాలలో ఒకటవ తరగతి నందు ప్రవేశము చేర్చుకోవడం జరిగిందని ఎంపి యూపీ ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సి నారాయణ తెలిపారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలను గుర్తించి పాఠశాల యందు ఒకటవ తరగతి నందు చేర్చుకోవడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. పిల్లల తల్లిదండ్రులను ఉత్తేజ పరుస్తూ పాఠశాలలో పిల్లలను చేర్చుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఐసిడిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీమతి గంగామణి సహకారంతో పిల్లలను గుర్తించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్ రూప్సింగ్ విజయలక్ష్మి పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నవాబుపేట జడ్పీ హైస్కూల్ సందర్శించిన జిల్లా విద్యాధికారి



తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి జూన్ 25: మండలంలోని నవాబుపేట జెడ్పీ హైస్కూల్ ను మంగళవారం జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు సందర్శించారు. పదవ తరగతి విద్యార్థులతో ముచ్చటించారు. విద్యా బోధన, సదుపాయాలు ఎలా అందుతున్నాయో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశమై పలు సూచనలు చేశారు. ప్రతి విద్యార్థి తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో పట్టు సాధించాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి స్కూలుకు హాజరయ్యే విధంగా చూడాలని తెలిపారు. పిల్లలకు మెరుగైన విద్యను అందించే విధంగా ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి పైన ప్రత్యేక శ్రద్ధ వహించి... వారు నైపుణ్యం సాధించేలా కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అంగన్ వాడి కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్య ప్రారంభానికి చర్యలు.

- రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ.
- ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా వాల్ పెయింటింగ్స్.
- త్రాగునీరు, టాయిలెట్, విద్యుత్ మొదలగు మౌలిక వసతుల కల్పన.
- జూలై మొదటి వారం నాటికి అంగన్వాడి టీచర్లకు పూర్వ ప్రాథమిక విద్య బోధనపై శిక్షణ పూర్తి.
- పిల్లల పోషక లోపాల నివారణ కట్టుదిట్టమైన చర్యలు.
- పూర్వ ప్రాథమిక విద్య కేంద్రాలుగా అంగన్ వాడి సెంటర్ల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి.





తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 25: అంగన్ వాడి కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్య ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ అన్నారు. మంగళవారం రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ అంగన్ వాడి కేంద్రాల అభివృద్ధి పై రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ మాట్లాడుతూ గత 5 నుంచి 6 సంవత్సరాలుగా పిల్లల సంక్షేమం కోసం కృషిచేసిన ప్రముఖమైన స్వచ్ఛంద సంస్థల సహకారంతో అంగన్ వాడి సెంటర్ల అభివృద్ధి కార్యాచరణ, పిల్లలకు నేర్పాల్సిన పాఠ్యాంశాలు, పిల్లల అభివృద్ధి తీసుకోవాల్సిన చర్యల ప్రణాళిక రూపొందించామని అన్నారు. జాతీయ, అంతర్జాతీయ ప్రమాణాలను దృష్టిలో ఉంచుకొని చిన్న వయసులో పిల్లలకు నేర్పాల్సిన వ్యక్తిగత పరిశుభ్రత, అంశాలు, నైపుణ్యాలతో కోర్సు సిద్ధం చేశామని, అంగన్ వాడి సెంటర్లలో పిల్లలకు నేర్పించాల్సిన అంశాల ను వివరిస్తూ అంగన్ వాడి టీచర్లకు ప్రత్యేక బుక్ లెట్ రూపొందించామని, జూలై మొదటి వారం నాటికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అంగన్ వాడి టీచర్లకు పూర్వ ప్రాథమిక విద్య పై శిక్షణ పూర్తి చేయాలని కలెక్టర్ లకు ఆమె సూచించారు. ప్రతి అంగన్ వాడి సెంటర్ లో ప్లే మ్యాట్ ఏర్పాటు చేయాలని, దీనిని రాష్ట్ర స్థాయి నుంచి అందించడం జరుగుతుందని, అదే విధంగా జిల్లా స్థాయిలో సంక్షేమ శాఖ వద్ద అందుబాటులో ఉన్న నిధులతో ప్రతి అంగన్ వాడి కేంద్రంలో పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా వాల్ పెయింటింగ్స్ వేయించాలని అన్నారు. అంగన్ వాడి కేంద్రాలలో సివిల్ వర్క్స్ కోసం మంజూరు చేసిన నిధులనువినియోగించుకుంటూ ప్రతి అంగన్ వాడి కేంద్రంలో త్రాగు నీరు, అవసరమైన మేర టాయిలెట్ల నిర్మాణం, విద్యుత్ మరమ్మత్తు మొదలగు పనులు పూర్తి చేయాలని అన్నారు. జిల్లా స్థాయిలో జరుగుతున్న అంగన్ వాడి శిక్షణ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా పర్యవేక్షించాలని, అంగన్ వాడి కేంద్రాలలో ఉన్న పిల్లలకు ఏక రూప దుస్తులు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. జూలై నెలలో అంగన్ వాడి పూర్వ ప్రాథమిక విద్య కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని, అప్పటి వరకు నిర్దేశించిన పనులు పూర్తి చేయాలని అన్నారు. చిన్నపిల్లల్లో పోషక లోపాల నివారణకు కట్టెదటమైన చర్యలు తీసుకోవాలని, ముందస్తుగా పోషక లోపం గల పిల్లలను అంగన్ వాడి టీచర్ల ద్వారా గుర్తించాలని అన్నారు. ప్రతి గ్రామం, పట్టణ ప్రాంతాల్లో ఉన్న అంగన్ వాడి టీచర్లు వారి పరిధిలో ఉన్న పిల్లల ఎదుగుదల గణనించాలని, అవసరమైన వారికి అదనపు పౌష్టికాహారం, పోషకాలు అందించాలని అన్నారు. గ్రామాలలో,పట్టణాలలో ఉన్న 1 నుంచి 6 సంవత్సరాల లోపు పిల్లలను అంగన్ వాడి కేంద్రాలలో రిజిస్టర్ చేయించి వారికి రెగ్యులర్ గా పౌష్టికాహారం అందించాలని అన్నారు. అంగన్ వాడి కేంద్రాలలో ఉన్న పిల్లల ఎదుగుదల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, వయసుకు తగిన బరువు ఎత్తు లేని పిల్లలను గుర్తించాలని, పిల్లల లో ఉన్న ఎదుగుదల,మానసిక సమస్యలను ముందస్తుగా గుర్తిస్తే వాటిని త్వరితగతిన పరిష్కరించె అవకాశం ఉంటుందని అన్నారు. ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు దివ్యాంగ సర్టిఫికెట్ త్వరితగతిన అందించేందుకు సదరం క్యాంపులలో అవసరమైన మేర స్లాట్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. వృద్ధుల సంక్షేమం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 14567 ద్వారా జిల్లాలో ఎవరైనా వయోవృద్ధులు వారి పిల్లలు- సంతానము లేదా వారసులు సరిగ్గా చూసుకోనట్లయితే, వారి సంక్షేమం పట్ల నిర్లక్ష్యం వహించినట్లయితే, వారికి అందాల్సిన కనీస అవసరాలతో పాటు జీవించే హక్కును కాలరాయడం, దుర్భాషలాడడం భౌతిక హింస ,శారీరక, మానసిక హింసలకు గురి చేసినట్లయితే వారిపై చట్టరీత్యా తగు చర్యలు జైలు శిక్ష మరియు జరిమానా విధించడం జరుగుతుందని ఈ సందర్భంగా సూచించడం జరిగింది. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జాతీయ,అంతర్జాతీయ ప్రమాణాలను దృష్టిలో ఉంచుకొని చిన్న వయసులో పిల్లలకు నేర్పాల్సిన వ్యక్తిగత పరిశుభ్రత, అంశాలు, నైపుణ్యాలతో కోర్సు ను, అంగన్ వాడి సెంటర్లలో పిల్లలకు నేర్పించాల్సిన అంశాల ను వివరిస్తూ అంగన్ వాడి టీచర్లకు ప్రత్యేక బుక్ లెట్ రూపొందించిన, జూలై మొదటి వారం నాటికి జిల్లా వ్యాప్తంగా ఉన్న అంగన్ వాడి టీచర్లకు పూర్వ ప్రాథమిక విద్య పై శిక్షణ పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రతి అంగన్ వాడి సెంటర్ లో ప్లే మ్యాట్ ఏర్పాటు చేయాలని,జిల్లా స్థాయిలో సంక్షేమ శాఖ వద్ద అందుబాటులో ఉన్న నిధులతో ప్రతి అంగన్ వాడి కేంద్రంలో పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా వాల్ పెయింటింగ్స్,వేయించాలని అన్నారు. ప్రతి అంగన్ వాడి కేంద్రంలో త్రాగు నీరు, అవసరమైన మేర టాయిలెట్ల నిర్మాణం, విద్యుత్ మరమ్మత్తు మొదలగు పనులు పూర్తి చేయాలని అన్నారు. జిల్లా స్థాయిలో జరుగుతున్న అంగన్ వాడి శిక్షణ కార్యక్రమాలను అధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని, అంగన్ వాడి కేంద్రాలలో ఉన్న పిల్లలకు ఏక రూప దుస్తులు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. జూలై నెలలో అంగన్ వాడి పూర్వ ప్రాథమిక విద్య కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని,అప్పటి వరకు నిర్దేశించిన పనులు పూర్తి చేయాలని అన్నారు. చిన్నపిల్లల్లో పోషక లోపాల నివారణకు కట్టెదటమైన చర్యలు తీసుకోవాలని, ముందస్తుగా పోషక లోపం గల పిల్లలను అంగన్ వాడి టీచర్ల ద్వారా గుర్తించాలని అన్నారు. ప్రతి గ్రామం, పట్టణ ప్రాంతాల్లో ఉన్న అంగన్ వాడి టీచర్లు వారి పరిధిలో ఉన్న పిల్లల ఎదుగుదల గణనించాలని, అవసరమైన వారికి అదనపు పౌష్టికాహారం, పోషకాలు అందించాలని అన్నారు. గ్రామాలలో, పట్టణాలలో ఉన్న 1 నుంచి 6 సంవత్సరాల లోపు పిల్లలను అంగన్ వాడి కేంద్రాలలో రిజిస్టర్ చేయించి వారికి రెగ్యులర్ గా పౌష్టికాహారం అందించాలని అన్నారు. అంగన్ వాడి కేంద్రాలలో ఉన్న పిల్లల ఎదుగుదల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, వయసుకు తగిన బరువు ఎత్తు లేని పిల్లలను గుర్తించాలని, పిల్లల లో ఉన్న ఎదుగుదల, మానసిక సమస్యలను ముందస్తుగా గుర్తిస్తే వాటిని త్వరితగతిన పరిష్కరించె అవకాశం ఉంటుందని అన్నారు. ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు దివ్యాంగ సర్టిఫికెట్ త్వరితగతిన అందించేందుకు సదరం క్యాంపులలో అవసరమైన మేర స్లాట్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. వృద్ధుల సంక్షేమం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 14567 ద్వారా జిల్లాలో ఎవరైనా వయోవృద్ధులు వారి పిల్లలు- సంతానము లేదా వారసులు సరిగ్గా చూసుకోనట్లయితే, వారి సంక్షేమం పట్ల నిర్లక్ష్యం వహించినట్లయితే, వారికి అందాల్సిన కనీస అవసరాలతో పాటు జీవించే హక్కును కాలరాయడం, దుర్భాషలాడడం భౌతిక హింస ,శారీరక, మానసిక హింసలకు గురి చేసినట్లయితే వారిపై చట్టరీత్యా తగు చర్యలు జైలు శిక్ష మరియు జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా సంక్షేమ అధికారి, బ్రహ్మాజీ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో మాట ఇచ్చిన ప్రకారం రైతుల కు రెండు లక్షల రుణమాఫీ చేస్తాం.

- టీపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామచంద్ర గౌడ్.



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 24: మెదక్ జిల్లా రామాయంపేట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏదైతే ప్రతిష్టాత్మకంగా తీసుకొని రైతులకు రూపాయలు రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో తీసుకునే నిర్ణయాన్ని 15 ఆగస్టు లోపు మాట ఇచ్చిన ప్రకారం కట్టుబడి రుణమాఫీ చేయడం జరుగుతుంది అందులో భాగంగా సవాల్ విసిరిన మాజీ మంత్రివర్యులు హరీష్ రావు గారు వెంటనే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా సమర్పించవలసిందిగా డిమాండ్ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామచంద్రన్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ జిల్లా కన్వీనర్ విప్లవ కుమార్ సుంకోజు దామోదర్ చారి మేఘమా గారి శంకరయ్య బైరం శంకర్ ఆశాది రాజు మరియు కోనాపూర్ సొసైటీ డైరెక్టర్ మామిడి సిద్ధరాములు తదితరులు పాల్గొన్నారు.

## బుగ్గారం వాసికి డాక్టరేట్..

- విద్యా, ఆధ్యాత్మిక కళాతపస్వి "నక్క రాజు"ను వరించిన డాక్టరేట్







తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూన్,24 : జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రానికి చెందిన ప్రముఖ విద్యావేత్త, ఉద్యమ కలాకారుడు, ఆధ్యాత్మిక చింతనాపరుడు నక్క రాజు డాక్టరేట్ అవార్డ్ కు ఎంపికయ్యారు. ఆసియా ఇంటర్ నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు నక్క రాజు డాక్టరేట్ అవార్డ్ కు ఎంపికైనట్లు జారీ చేసిన ఉత్తర్వుల ప్రతి మంగళ వారం ఆయనకు అందింది. గత 18 సంవత్సరాల నుండి అటు విద్యా రంగంలో కొనసాగుతూ శ్రీ గ్లోబల్ హైస్కూల్ ను బుగ్గారంలో స్థాపించి, ఇటు కళా రంగంలో ప్రాణదాత (జనని) వేదిక ద్వారా గత 12 సంవత్సరాలుగా ప్రతిఏటా మహాశివరాత్రిని పురస్కరించుకొని ఆరుసార్లు 24 గంటల నిర్విరామ గాన స్వరాభిషేకం నిర్వహిస్తూ వస్తున్నారు. ఎంతో మంది యువతీ యువకులకు స్ఫూర్తిదాయకంగా విద్యా, ఆధ్యాత్మిక, భక్తి రంగాల్లో నక్క రాజు చేస్తున్న ఎనలేని సేవలను గుర్తించి ఆసియా ఇంటర్నేషనల్ సాంస్కృతిక పరిశోధన విశ్వవిద్యాలయం డాక్టరేట్ అవార్డు కు ఎంపిక చేశారు. ఈ ఎంపికలో యూనివర్సిటీ కో- ఆర్డినేటర్, స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఎన్జీవో చైర్మన్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్, తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ లు ప్రోద్భలం అందించారు. జూలై 13,న హైదరాబాద్ లోని సరస్వతి పరిషత్ ఆడిటోరియంలో నిర్వహించనున్న అవార్డుల ప్రధానోత్సవంలో అతిరథ మహారథుల మధ్య ఈ అవార్డు అందించనున్నట్లు సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. అనేక మంది ప్రముఖులు, ప్రజలు, భక్తులు నాతో అన్ని రంగాలలో సహకరించడం వల్లనే నాకొక గుర్తింపు, ఈ డాక్టరేట్ అవార్డు లభించిందని అవార్డ్ గ్రహీత, గ్లోబల్ హైస్కూల్ కరస్పాండెంట్ నక్కరాజు తెలియజేశారు. వారందరికీ ఈ అవార్డ్ సెలెక్షన్ కు ప్రోత్సాహాన్ని అందించిన స్ఫూర్తి ప్రదాతలకు ఈ సందర్భంగా నక్క రాజు కృతజ్ఞతలు తెలియజేశారు.

## శివకుమార్ పై దాడి చేసిన స్కూల్ అసిస్టెంట్ రమేష్ ను.

- విధుల్లో నుంచి తొలగించాలని . జిల్లా విద్యాధికారికి ఫిర్యాదు



FIRST INFORMATION REPORT
(Under Section 154 and 157 Cr.P.C)
T.S.P.M. Orders 470,500

1. District Nizamabad  P.S. Armoor  Year 2024  FIR No. 263/2024  Date 19-05-2024
2. Acts & Section(s): 448,324,427,506,r/w 34 IPC,
3. a) Occurrence of Offence: Day Friday  Date & Time From 17-05-2024 20:30:00
Date & Time To  Prior To  Time Period
b) Information Received at P.S.: Date & Time 19-05-2024 20:00
General Diary Reference: Entry No 14  Date & Time 19-05-2024 20:00
4. Type of Information: Written
5. Place of Occurrence:
a) Distance and Direction From P.S.: 03 Kms, East  Beat No.
b) Address Place at Thirumala Colony  Area/Mandal Armoor  Street/Village Armur
City/District Nizamabad  State Telangana  PIN
c) In case, outside the limit of this Police Station, then
Name of P.S.  District
6. Complainant / Informant:
a) Name Sri. Gurijala Shivakumar
b) Father's/Husband's Name Narayana
c) Date/Year of Birth  Age 40 Years
d) Nationality India  e) Caste Ausula
f) Passport No  Date of Issue  Place of Issue
g) Occupation Gold Smith  Mobile No. 6304960453
h) Address House No Thirumala Colony  Area/Mandal Armoor  Street/Village Armur
City/District NIZAMABAD  State TELANGANA  PIN
7. Details of known/suspected/unknown accused with full particulars:
Serial No : 1
a) Name Sirlancha Ramesh
b) Father's/Husband's Name
c) Occupation  d) Caste  e) Gender Male
f) Age  Nationality India
g) Address
House No  Street/Village  Area/Mandal
City/District  State  PIN
h) Phone(Off)  Phone(Resi)  Cell No
i) Email



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 25 : నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మున్సిపాలిటీ పరిధిలోని తిరుమల కాలనీలో ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.. పూర్తి వివరాలు వెళ్తే తిరుమల కాలనీలో గురజాల శివకుమార్ నవ్య దంపతులు నివసిస్తున్నారు.. దంపతుల మధ్య గొడవ జరగడంతో ... అలిగి పుట్టింటికి వెళ్ళిన నవ్య. అమ్మాకు . దంపతుల మధ్య జరిగిన విషయం చెపుతుండగా . అప్పుడే అక్కడికి వచ్చిన తన మేనమామ అయినటువంటి స్కూల్ అసిస్టెంట్ రమేష్ నలుగురిని వెంటపెట్టుకొని తిరుమల కాలనీలో నివసిస్తున్న శివకుమార్ ఇంటి లోపలి ప్రవేశించి అతని మీదికి కత్తులతో కర్రలతో దాడి చేయడంతో అక్కడి నుంచి శివకుమార్ తప్పించుకొని పరారయ్యాడు. మరుసటి రోజు ఆర్మూర్ పోలీస్ స్టేషన్లో శివకుమార్ ఫిర్యాదు చేయడంతో స్కూల్ అసిస్టెంట్ రమేష్ పై అలాగే అతనితో వచ్చిన నలుగురు పై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు. మంగళవారం నాడు నిజామాబాద్ జిల్లా విద్యశాఖ అధికారి దుర్గాప్రసాద్ కి ఈరోజు ఫిర్యాదు చేయడం జరిగినది.. స్కూల్ అసిస్టెంట్ రమేష్ పై గతంలో వేరే పోలీస్ స్టేషన్లో క్రిమినల్ కేసులు ఉన్నాయని స్కూల్ అసిస్టెంట్ రమేష్ ను సస్పెండ్ చేయాలని చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని మాకు న్యాయం చేయగలరని గురజాల శివకుమార్ కోరారు.


## ఎట్టకేలకు కదిలిన డాలి సరకు రవాణా నౌక!

అమెరికాలోని బాల్టిమోర్ వంతెన కూలిపోవడానికి కారణమైన డాలి సరకు రవాణా నౌక అక్కడి నుంచి బయల్దేరింది. 16 నుంచి 18 గంటల ప్రయాణం అనంతరం ఆ నౌక వర్జీనియాలోని నార్‌ఫోల్క్‌కు చేరుకోనుంది. కాగా మార్చి 26న బాల్టిమోర్ పోర్ట్ నుంచి బయల్దేరిన నౌక కాసేపటికే పటాప్‌స్కో నదిపై ఉన్న ఫ్రాన్సిస్ స్కాట్ కీ బ్రిడ్జిని ఢీకొట్టింది. దీంతో ఆ బ్రిడ్జి కుప్పకూలింది. ఆ నౌకలో ఎక్కువ మంది భారత సిబ్బందే ఉన్నారు.

## అంగన్ వాడి కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్య ప్రారంభానికి చర్యలు......

### రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 25: అంగన్ వాడి కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్య ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ అన్నారు. మంగళవారం రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ అంగన్ వాడి కేంద్రాల అభివృద్ధి పై రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ మాట్లాడుతూ గత 5 నుంచి 6 సంవత్సరాలుగా పిల్లల సంక్షేమం కోసం కృషిచేసిన ప్రముఖమైన స్వచ్ఛంద సంస్థల సహకారంతో అంగన్ వాడి సెంటర్ల అభివృద్ధి కార్యాచరణ, పిల్లలకు నేర్పాల్సిన పాఠ్యాంశాలు, పిల్లల అభివృద్ధి తీసుకోవాల్సిన చర్యల ప్రణాళిక రూపొందించామని అన్నారు. జాతీయ, అంతర్జాతీయ ప్రమాణాలను దృష్టిలో ఉంచుకొని చిన్న వయసులో పిల్లలకు నేర్పాల్సిన వ్యక్తిగత పరిశుభ్రత, అంశాలు, నైపుణ్యాలతో కోర్సు సిద్ధం చేశామని, అంగన్ వాడి సెంటర్లలో పిల్లలకు నేర్పించాల్సిన అంశాల ను వివరిస్తూ అంగన్ వాడి టీచర్లకు ప్రత్యేక బుక్ లెట్ రూపొందించామని, జూలై మొదటి వారం నాటికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అంగన్ వాడి టీచర్లకు పూర్వ ప్రాథమిక విద్య పై శిక్షణ పూర్తి చేయాలని కలెక్టర్ లకు ఆమె సూచించారు. ప్రతి అంగన్ వాడి సెంటర్ లో ప్లే మ్యాట్ ఏర్పాటు చేయాలని, దీనిని రాష్ట్ర స్థాయి నుంచి అందించడం జరుగుతుందని, అదే విధంగా జిల్లా స్థాయిలో సంక్షేమ శాఖ వద్ద అందుబాటులో ఉన్న నిధులతో ప్రతి అంగన్ వాడి కేంద్రంలో పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా వాల్ పెయింటింగ్స్ వేయించాలని అన్నారు. అంగన్ వాడి కేంద్రాలలో సివిల్ వర్క్స్ కోసం మంజూరు చేసిన నిధులను వినియోగించుకుంటూ ప్రతి అంగన్ వాడి కేంద్రంలో త్రాగు నీరు, అవసరమైన మేర టాయిలెట్ల నిర్మాణం, విద్యుత్ మరమ్మత్తు మొదలగు పనులు పూర్తి చేయాలని అన్నారు. జిల్లా స్థాయిలో జరుగుతున్న అంగన్ వాడి శిక్షణ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా పర్యవేక్షించాలని, అంగన్ వాడి కేంద్రాలలో ఉన్న పిల్లలకు ఏక రూప దుస్తులు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.




జూలై నెలలో అంగన్ వాడి పూర్వ ప్రాథమిక విద్య కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని, అప్పటి వరకు నిర్దేశించిన పనులు పూర్తి చేయాలని అన్నారు. చిన్నపిల్లల్లో పోషక లోపాల నివారణకు కట్టెదటమైన చర్యలు తీసుకోవాలని, ముందస్తుగా పోషక లోపం గల పిల్లలను అంగన్ వాడి టీచర్ల ద్వారా గుర్తించాలని అన్నారు. ప్రతి గ్రామం, పట్టణ ప్రాంతాల్లో ఉన్న అంగన్ వాడి టీచర్లు వారి పరిధిలో ఉన్న పిల్లల ఎదుగుదల గణనించాలని, అవసరమైన వారికి అదనపు పౌష్టికాహారం, పోషకాలు అందించాలని అన్నారు. గ్రామాలలో, పట్టణాలలో ఉన్న 1 నుంచి 6 సంవత్సరాల లోపు పిల్లలను అంగన్ వాడి కేంద్రాలలో రిజిస్టర్ చేయించి వారికి రెగ్యులర్ గా పౌష్టికాహారం అందించాలని అన్నారు. అంగన్ వాడి కేంద్రాలలో ఉన్న పిల్లల ఎదుగుదల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, వయసుకు తగిన బరువు ఎత్తు లేని పిల్లలను గుర్తించాలని, పిల్లల లో ఉన్న ఎదుగుదల, మానసిక సమస్యలను ముందస్తుగా గుర్తిస్తే వాటిని త్వరితగతిన పరిష్కరించె అవకాశం ఉంటుందని అన్నారు. ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు దివ్యాంగ సర్టిఫికెట్ త్వరితగతిన అందించేందుకు సదరం క్యాంపులలో అవసరమైన మేర స్లాట్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. వృద్ధుల సంక్షేమం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 14567 ద్వారా జిల్లాలో ఎవరైనా వయోవృద్ధులు వారి పిల్లలు- సంతానము లేదా వారసులు సరిగ్గా చూసుకోనట్లయితే, వారి సంక్షేమం పట్ల నిర్లక్ష్యం వహించినట్లయితే, వారికి అందాల్సిన కనీస అవసరాలతో పాటు జీవించే హక్కును కాలరాయడం, దుర్భాషలాడడం భౌతిక హింస ,శారీరక, మానసిక హింసలకు గురి చేసినట్లయితే వారిపై చట్టరీత్యా తగు చర్యలు జైలు శిక్ష, జరిమానా విధించడం జరుగుతుందని ఈ సందర్భంగా సూచించారు

. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి బావయ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి , కామారెడ్డి చే జారీ చేయనైనది.

## ,ఎల్లమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



తెలంగాణ కెరటం :రాయపోల్ ప్రతినిధి :జూన్ 25వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ గౌడ సంఘం సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సంతోషంగా జీవించాలని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి ఉంటుందని గౌడ సంఘం సభ్యులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాదాసు నర్సాగౌడ్. బాల్ లింగం గౌడ్. మాజీ ఎంపీటీసీ రాజు గౌడ్. పెంట గౌడ్.మాదాసు శ్రీనివాస్ గౌడ్. మాదాస్ నవీన్ గౌడ్. మురళి గౌడ్. అందిపురం ఎల్లా గౌడ్. జెడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి. మండల బిఆర్ అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ. మండల కో ఆప్షన్ సభ్యులు పర్వేజ్ అహ్మద్. టిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు వెంకట్ గౌడ్. కర్నాల సత్యనారాయణ. మండల నాయకులు కల్లూరి శ్రీనివాస్ ఇప్ప దయాకర్. బుజ్జి బాగిరెడ్డి మల్ల గౌడ్. దయాకర్ రెడ్డి.గౌరిగారి పరశురాములు. భార్గవ్ రామచంద్రం గౌడ్. మధు. సందీప్ రెడ్డి. మహేష్. కరంపల్లి రాజిరెడ్డి. తోట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ ఎంపీ రఘునందన్ రావు శాలువాతో సన్మానించిన పంజా విజయ్ కుమార్.



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 25: భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కార్యాలయం మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు ఢిల్లీలో ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం బిజెపి మెదక్ అసెంబ్లీ ఇన్చార్జి నిజాంపేట జడ్పిటిసి సభ్యుడు పంజాబ్ జై కుమార్ మర్యాదపూర్వకంగా ఎంపీ రఘునందన్ రావు ని కలిసి శాలువా కప్పి అభినందనలు తెలిపారు పంజా విజయ్ కుమార్ వెంట బిజెపి సీనియర్ నాయకుడు శంకర్ గౌడ్, భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డయల్ 100 కాల్స్ కు స్పందించి వెంటనే సంఘటనా స్థలానికి చేరుకోవాలి

**- సైబర్ మోసాల పై ప్రజలకు అవగాహన కల్పించాలి**

**- జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్**

తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూన్,25 : జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24/7 గస్తీ నిర్వహించాలని సూచించారు. ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. జగిత్యాల పట్టణ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరి కృషి చేయాలని సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు.




టౌన్ పరిసరాలు ఎలాంటి సంఘటనలు జరిగినా పై అధికారులకు తక్షణమే తెలియజేయాలని సూచించారు. పట్టణ పరిధిలో ట్రాఫిక్ కు ఎలాంటి అంతరాయం జరగకుండా చూసుకోవాలని సూచించారు. ప్రస్తుత రోజుల్లో మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి కావున ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ మరియు టౌన్ సిబ్బంది అందరూ డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వారిపై పై ఎక్కువ దృష్టి సారించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. డిఎస్పి రఘు చందర్ గారు, టౌన్ ఇన్స్పెక్టర్ వేణు గోపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

## రెజింతల్ సిద్ధి వినాయక దర్శించుకున్న డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి




తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 25 సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ఈరోజు అంగారక సంకట చతుర్థి సందర్భంగా రేజింతల్ సిద్ధి వినాయకుడి దర్శించుకునీ నియోజకవర్గంలో ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో పాడి పంటలు సమృద్ధిగా పండాలని ఆ విఘ్నేశ్వరుడిని వేడుకున్న డా. పట్లోళ్ల సంజీవ రెడ్డి శాసనసభ్యులు పట్లోల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి వారితో పండరి రెడ్డి. రాంచేందర్ మాజీ ఎంపీటీసీ లు . ఈశ్వరప్ప మాజీ సర్పంచ్. వినోద్ పటేల్ పార్లమెంట్ మాజీ అధ్యక్షులు . శంకర్ ముదిరాజ్ తాలూకా సంగం అధ్యక్షులు . బి రాజు యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు. అశోక్ డీలర్ . తదితరులు పాల్గొన్నారు

## పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ



తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి: కామారెడ్డి జిల్లా పిట్లం మండలం తిమ్మా నగర్ గ్రామంలోని ఎంపియుపిఎస్ పాఠశాల విద్యార్థులకు మంగళవారం నాడు ప్రభుత్వ అందజేస్తున్న ఉచిత ఏకరూప దుస్తులను పంపిణీ చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి నారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీమతి లక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్ రూప్సింగ్ భూలక్ష్మి భవ్య విజయలక్ష్మి మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



తెలంగాణ కెరటం:రాయపోల్ :ప్రతినిధి: జూన్ 25: రాయపోల్ మాజీ సర్పంచ్ మౌనిక రాజిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి. ఇటీవల అనారోగ్యంతో కాసుల రాజిరెడ్డి మృతి చెందిన విషయం తెలుసుకొని మంగళవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, జెడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి, కో ఆప్షన్ పర్వీజ్, మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు వెంకట నరసింహారెడ్డి, తొగుట మండల అధ్యక్షులు రామ్ రెడ్డి, రాయపోల్ మండల ఉపాధ్యక్షులు కర్నాల సత్యనారాయణ. వెంకట్ గౌడ్, రాష్ట్ర యువజన నాయకులు అనుమండ్ల రాజిరెడ్డి, రాయపోల్ మాజీ ఎంపిటిసి అందిపూర్ రాజు గౌడ్, జిల్లా యువజన నాయకులు కల్లూరి శ్రీనివాస్, ఇప్ప దయాకర్, కొత్తపల్లి గ్రామ అధ్యక్షులు బుజ్జి, మాజీ సర్పంచ్ రామచంద్రం, బాగిరెడ్డి, మాదాసు నవీన్, మురళి గౌడ్, గల్వ దయాకర్ రెడ్డి. రంగారెడ్డి తదితరులు ఉన్నారు.

### ఆరు గ్యారంటీలు అమలు చేసి చిత్తశుద్ధిని నిరూపించుకోండి ఎబండిపెల్లి సతీష్ సోషల్ మీడియా మండల అధ్యక్షులు

తెలంగాణ కెరటం బెజ్జంకి మండలం జూన్ 25 : కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ మేనిఫెస్టో లో హామీ ఇచ్చిన విధంగా ఆరు గ్యారంటీలు ఆగష్టు 15 లోపు అమలు చేయాలాని, లేదంటే ప్రజలు తిరగబడే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు గారు ఇచ్చిన మాటకు కట్టుబడి రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నారని, ఆరు గ్యారంటీలు ఆగష్టు 15 లోపు అమలు చేయకపోతే మీ ఎమ్మెల్యేలు అందరూ రాజీనామా చేయడానికి సిద్ధమా అని ప్రశ్నించారు రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ శాంతి భద్రతలు గాలికి వదిలేసి, ఢిల్లీకి గాలిలో తిరుగుతున్నారు అని ఎద్దేవా చేశారు. పార్టీలో చేరికల మీద ఉన్న దృష్టి ప్రజా పాలన మీద ఈ ప్రభుత్వానికి లేదనీ సతీష్ అన్నారు. దీనికి ఇటీవల జరిగిన అఘాయిత్యాలు, పసిపిల్లల మీద జరిగిన హత్యాయత్నాలే నిదర్శనం అని, ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి రాష్ట్రంలో హెూం మంత్రిని నియమించి నిందితులను శిక్షించి బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని సతీష్ డిమాండ్ చేశారు.

## ప్రధానమంత్రి విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.**

తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 25: ప్రధానమంత్రి విశ్వకర్మ పథకాన్ని జిల్లా ప్రజల వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలియజేశారు. మంగళవారం కలెక్టర్ చాంబర్లో జిల్లా అధికారుల తో ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం అమలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి విశ్వకర్మ పథకాన్ని గురించి పట్టణాలలో, మండలంలో స్వయం సహాయక బృందాలు, పట్టణాభివృద్ధి సంస్థ రిసోర్స్ పెర్సన్స్ ద్వారా విస్తృత స్థాయిలో ప్రచారం చేయాలనీ అధికారులను ఆదేశించారు. చేతివృత్తుల వారి సంఖ్య గణనీయంగా ఉన్నదని, కమ్మరి కుమ్మరి, వడ్రంగి, మంగలి, చాకలి, వడ్డెర, అవసలి ,కంసాలి ,కులవృత్తుల వంశ పారపర్యం గా కొనసాగిస్తున్న వారందరినీ విశ్వకర్మలు గా పిలుస్తున్నామని, ఈ క్రమంలో 18 కులవృత్తుల వారి జీవితాల్లో వెలుగు నింపడమే ఈ పథకం యొక్క ఉద్దేశం అని అన్నారు. ముఖ్య ఉద్దేశం చేతివృత్తుల వారందరినీ కళా నైపుణ్యం కాలానుగుణంగా వారి ఉత్పత్తులు వాటి ప్రత్యేకతలు ప్రపంచవ్యాప్తంగా విస్తరించాలని అన్నారు. స్వయం ఉపాధిగా తమ తమ వృత్తిలో చేతి పనిముట్లు ఉపయోగిస్తూ జీవించే వడ్రంగి పనులవారు ,ఇనుప పనిముట్లు చేసే కమ్మరి, కంసాలి వారు ,చర్మకార వృత్తిలో ని మోచీలు, వీధుల్లో తిరుగుతూ తాళాలు ఇతర మరమతులు చేసేవారు, బీట కమ్మరీ, బంగారు, వెండి తయారుచేసే అవసలివారు, కుండలు చేసే కుమ్మరి, బుట్టలల్లే మేదరి వారు, ఇంటి నిర్మాణ పనుల్లో ఉండే ఉప్పరి వారు, పొరకలు, తట్టలు చేసే ఎరుకల వారు ,బొమ్మలు చేసేవారు, చాకలి, మంగలి, పువ్వులు అల్లే వారు, దర్జీ ,చేపలు పట్టే వలలు తయారు చేసేవారు. మొత్తం 18 కులవృత్తులు ఈ పథకానికి అర్హులు అని తెలియజేశారు. పనిముట్లకు ప్రోత్సాహకం గా 15,000 రూపాయలు అందించడం తో పాటు గుర్తింపు కార్డ్, ధృవీకరణ పత్రం అందజేస్తారని తెలిపారు. మొదటి విడత లక్ష రూపాయల వరకు రుణసదుపాయం గా అందజేస్తారని తిరిగి 18 మాసాలలోచెల్లించాలని ,రెండవ విడత రెండు లక్షల వరకు లోన్ అందజేస్తారని, 36 నెలల్లో తిరిగి చెల్లించాలని పేర్కొన్నారు. పి ఏం స్వనిధి , ముద్ర , పి ఏం ఇ జి పి ద్వారా లోన్ పొంది తిరిగి చెల్లించడం లో విఫలమైన వారికీ ప్రధానమంత్రి విశ్వకర్మ పథకానికి అనర్హులని తెలిపారు. నైపుణ్యం పెంపు దాల, డిజిటల్ లావాదేవీల ప్రోత్సాహకం వ్యాపార అవకాశాల పెంపుదలకు సంబంధించిన ముఖ్యంశాలు ఉంటాయి. పిఎం విశ్వకర్మ పోర్టల్ లో వివరాలు పొందుపర్చారని తెలిపారు. సాంప్రదాయ కళలకు నైపుణ్యానికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిరంతరం సంభవిస్తున్న మార్పులను దృష్టిలో ఉంచుకొని ,ఆధునిక పద్ధతులతో శిక్షణ 5 రోజులు నుండి ఏడు రోజుల పాటు శిక్షణ అందిస్తారని , శిక్షణ పొందినవారికి రోజుకు 500 స్టైప%శీ%డ్ అందిస్తారని , ప్రాథమిక కళ నైపుణ్య శిక్షణ, ఆధునిక కళ నైపుణ్యం పెంపు కోసం 15 రోజుల పైచిలుకు శిక్షణ ప్రతిరోజు 500 స్టైప%శీ%డ్ ను అందిస్తారని తెలిపారు. శిక్షణ పొందిన వారికీ నేషనల్ స్కిల్ క్వాలిఫికేషన్ ధృవీకరణ లను అందజేస్తారని అన్నారు.




ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా, రేషన్ కార్డు తో, డిజిటల్ సేవా కేంద్రాలలో ఆన్లైన్లో నవోదు చేసుకోవాలన్నారు. గ్రామపంచాయతీ లేదా మున్సిపల్ వారి వివరాలను ధృవీకరిస్తారు. జిల్లా అమలు కమిటీ ఆమోదముద్ర వేస్తుంది .ఎమ్ ఎస్ ఎం ఈ, ఎం ఎస్ డి ఇ బ్యాంకు, తదితర అధికారులతో కూడిన కమిటీ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ పథకంలో భాగంగామెదక్ జిల్లా నుండి 1534 దరఖాస్తులు స్టేజ్ ల వారీగా త్వరితగతిన ప్రణాళిక బద్ధంగా క్లియర్ చేసే విధంగా చర్యలు తీసుకున్నామని వివరించారు. చేతి,కుల వృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారిలో సామర్థ్యం మెరుగుపరిచి ఉత్పాదకత నాణ్యత, ఉత్పత్తులను పెంచడం ఈ పథకం ఉద్దేశం అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎం ఎస్ ఎం ఈ అసిస్టెంట్ డైరెక్టర్ గుల్షన్ సింగ్,జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కృష్ణమూర్తి, డి ఆర్డి ఓ శ్రీనివాస్ రావు,పిడి మెప్మా ఇందిరా,ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి అధికారి విజయ లక్ష్మి, బీసీ అభివృద్ధి అధికారి నాగరాజు, లీడ్ బ్యాంక్ మేనేజర్ నరసింహ మూర్తి , రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లికి గుండెపోటు అనే వదంతులు ఎవరు నమ్మవద్దు

తెలంగాణ కెరటం బెజ్జంకి మండలం జూన్ 25 : మానకొండూరు ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సోమవారం రోజున స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. అయితే కొంతమంది ప్రచార మాధ్యమాలలో గుండెపోటుకు గురైనట్టు జరుగుతున్న ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదుని, ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఎమ్మెల్యే గారు స్వల్ప అస్వస్థతకు గురికావడంతో విశ్రాంతి తీసుకోవాలన్న వైద్యుల సలహా, సూచన మేరకు మంగళవారం తిమ్మాపూర్ మండలం కొత్తపల్లిలో నిర్వహించిన మెగా జాబ్ మేళా ప్రారంభోత్సవానికి హాజరు కాకుండా వారి సతీమణి డాక్టర్ కవ్వంపల్లి అనురాధ గారిని మేళాకు పంపించడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే ఆరోగ్య విషయంలో వదంతులను




ఎవరు నమ్మకూడదని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి క్యాంపు కార్యాలయం నుండి విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.

## ఆ ప్రచారం అవాస్తవం రైల్వేశాఖ ప్రకటన

ఐఆర్సీటీసీ లో ఇతరులకు టికెట్ బుక్ చేస్తే జైలు శిక్ష, భారీ జరిమానా పడుతుందంటూ కొద్ది రోజులుగా వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. వీటిపై రైల్వేశాఖ తాజాగా స్పందించింది. ఈ ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని స్పష్టం చేసింది. పర్సనల్ యూజర్ ఐడీతో కుటుంబ సభ్యులు, బంధువులు, ఫ్రెండ్స్.. ఎవరికైనా ఈ-టికెట్లు బుక్ చేసుకోవచ్చని తెలిపింది. ఒక ఐడీతో నెలకు 12 టికెట్లు, ఆధార్ అనుసంధానం పూర్తి చేసుకున్నవారు నెలలో 24 టికెట్లు వరకూ బుక్ చేసుకోవచ్చు.

## నూతన ప్రజాస్వామిక విప్లవం ద్వారానే ప్రజల మౌళిక సమస్యలకు పరిష్కారం

**- కామ్రేడ్ ఎం.వి. ప్రసాద్, వసంతక్కల 19 వ వర్ధంతి సభలో సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లెపల్లి ప్రబాకర్ స్పష్టం.**

**- ఐపిఓడబ్ల్యూ మెరుగు పుణ్యవతి అధ్యక్షతన బాలజీనగర్ లో జరిగిన సభ**

తెలంగాణ కెరటం జవహర్ నగర్ కాప్రా: దోపిడి, పీడన, అణిచివేతలకు వ్యతిరేకంగా భూమి, భుక్తి, విముక్తి కోసం పోరాడిన గోదావరిలోయ విప్లవ ప్రతిఘటనోద్యమ నాయకులు కామ్రేడ్ ఎం.వి.ప్రసాద్, వసంతక్కలు పీడిత ప్రజలకు ప్రియమైన నేతలని సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ, కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లెపల్లి ప్రబాకర్ కొనియాడారు. 2024 జూన్ 25 మంగళవారం రోజున జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్, వెంకటేశ్వర కాలనీలో గల మా గ్రుహలక్ష్మీ సేవా సంఘం ఆవరణలో ఎం.వి.ప్రసాద్, వసంతక్కల 19 వ వర్ధంతిని ఐపిఓడబ్ల్యూ మేడ్చల్ జిల్లా కన్వీనర్ ఎం.పుణ్యవతి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ జూన్-18 నుండి 25 వరకు జిల్లాల వారిగా ప్రసాదన్న, వసంతక్కల వర్ధంతి సభలు, సమావేశాలు నిర్వహించండి అని ఇచ్చిన పిలుపులో బాగంగా జరిగిన సభలో ఎం.ప్రబాకర్ తో పాటు, భారత రైతు-కూలీ సంఘం, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి నకిరేకంటటి చిట్టిబాబు, భారత ప్రగతిశీల మహిళా సంఘం (ఐపిఓడబ్ల్యూ) జాతీయ కన్వీనర్ సంపంగి పద్మ, రాష్ట్ర కార్యదర్శి పెర్క సునీత, ఇప్టూ (శ్రామిక స్పందన) జాతీయ కార్యదర్శి షేక్ షావలి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి కె.నర్సన్న, ధక్షిణ భారతదేశ రాజకీయ సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు మహ్మద్ రషీద్ ద్రావిడ మరియు





నేతప్ప, మైమూద్, సిద్దిరాజు, బడిగే వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని ప్రసంగించారు. సభకు ప్రారంభంలో ప్రసాద్, వసంతల చిత్రపటాలకు పూలమాలలు వేసి, సంతాప సూచికంగా రెండు నిముషాలు మౌనం పాటించి, ఘనమైన విప్లవ నివాళులు అర్పించారు. అనంతరం ఆపరేషన్ కగార్ పేరుతో చత్తీస్ ఘడ్ లో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆదివాసి గిరిజన ప్రజలపై అంతిమ యుద్దాన్ని వెంటనే ఆపాలని, జనశక్తి కూర రాజన్న విప్లవోద్యమంలో చేసిన రాజకీయ హత్యలపై ఆత్మవిమర్శ చేసుకొని, భారత విప్లవ ప్రజానీకానికి భహిరంగ క్షమాపణలు చెప్పాలని ఐపివైఎల్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి బానోత్ సంతోష్ నాయక్ సభలో ప్రవేశపెట్టి తీర్మానించారు.

Edited, Printed Published & Owned by **KUKKLA RAJU**, Printed at: **VARNITHA PRINTING PRESS**, 6 49/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDY DISTRICT 503111. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR: **KUKKLA RAJU**. **RNI NO TELTEL/2022/82307** Cell: 9032191112 **Email:** telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net